

పండుగ సందడి

● నేడు వినాయక చవితి



గుడ్లవల్లేరులో జోరుగా సాగుతున్న పత్రి, పండ్ల అమ్మకాలు

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా మంగళవారం సందడి వాతావరణం నెలకొంది. గణపతి మట్టి విగ్రహాలు, పత్రులు, పూలు, ఫలాల విక్రయాలు జోరుగా సాగాయి. గ్రామాల్లో ఇప్పటికే చలువ పందిళ్లను సిద్ధం చేశారు. బుధవారం ప్రజల నుంచి విఘ్నేశ్వరులు పూజలు అందుకోనున్నారు. ఆయా పందిళ్లలో తొమ్మిది రోజుల పాటు కొలువు తీరనున్నారు.



చల్లపల్లిలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న అవనిగడ్డ డీఎస్పీ విద్యశ్రీ, ముస్లిం మత పెద్దలు

8

మినుము, ధాన్యం రైతులకు ఈ ఏడాది ఎదురుగాలి వీచింది. కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాలేదు. దీంతో భవిష్యత్తులో పెరుగుతుందని నిల్వ చేసుకున్నారు. ఎన్నాళ్లు ఎదురు చూసినా ధరలు పెరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిల్వ చేసిన పంటను ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.

ధరాఘాతం!

పెరగని మినుము ధరలు

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.7,700

ప్రస్తుతం వ్యాపారులు కొనుగోలు చేసేది రూ.7,100

గతేడాది ఇదే రోజుల్లో బహిరంగ మార్కెట్ ధర రూ. 10,500



- **బీపీటీ-5204 రకం ధాన్యం ధరలది అదే దారి**
- **ఈ ఏడాది రూ.1800.. గతేడాది రూ.2,200**
- దిక్కుతోచని స్థితిలో రైతన్నలు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : మినుము ధరలు ఈ ఏడాది రైతులను తీవ్రంగా నిరాశపరిచాయి. వ్యాపారులు కూడబలుక్కుని ధరలను బహిరంగ మార్కెట్‌లో తగ్గించి వేశారు. ప్రభుత్వం క్వింటా మినుముల మద్దతు ధర రూ.7,700 ప్రకటించింది. ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి మినుము తీతలు పూర్తయ్యాయి. గత మార్చి మొదటి వారంలో క్వింటా మినుములు రూ.7,500 వరకు వారం రోజుల పాటు వ్యాపారులు కొనుగోలు చేశారు. మినుము తీతలు వేగవంతం కావడంతో రూ.7,100 ధరను తగ్గించి వేశారు. దీంతో రైతులు రానున్న రోజుల్లో మినుము ధర పెరుగుతుందనే ఆశతో నిల్వ చేసి ఉంచారు. గత ఆరు నెలలుగా మినుము ధర క్వింటాకు వంద రూపాయలు కూడా పెరగలేదు. దీంతో రైతులు తమ వద్ద ఉన్న మినుమును తక్కువ ధరకు విక్రయించాలా వద్దా అనే మీమాంసలో కొట్టు మిట్టాడుతున్నారు.

గతేడాదితో పోలిస్తే దారుణంగా ధరలు

గతేడాది జూలై, ఆగస్టు నెలల్లో క్వింటా మినుము రూ.10 వేల నుంచి 10,500 విక్రయించామని రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది రూ.7,100 మించి ధర పలకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది క్వింటాకు రూ.3,400 కోల్పోతున్నామని అంటున్నారు. ఎకరానికి సరాసరిన ఐదు క్వింటాళ్ల దిగుబడి వచ్చినా ధర విషయంలో నష్టపోతున్నామని వాపోతున్నారు. కంకిపాడు, ఉయ్యూరు, పామర్రు, తోట్లవల్లూరు, దివిసీమ ప్రాంతంలోని చల్లపల్లి, ఘంటసాల, మొవ్వ, మచిలీపట్నం, గూడూరు, గన్నవరం తదితర మండలాలకు చెందిన రైతులు మినుము ధరలు పెరుగుతాయనే ఆశతో నిల్వచేసి ఉంచారు. ఎన్ని రోజులు ఎదురు చూసినా మినుము ధర మాత్రం పెరగడం లేదని రైతులు చర్చించుకుంటున్నారు.

తెనాలి, గుంటూరు మార్కెట్‌లకు తరలించాల్సిందే..

జిల్లాలో రైతుల వద్ద ఉన్న మినుమును స్థానికంగా ఉన్న వ్యాపారులకు విక్రయిస్తే వారు తెనాలి, గుంటూరు మార్కెట్‌లకు తరలించి రైతులకు నగదు చెల్లింపులు చేస్తారు. ప్రస్తుతం వ్యాపారులు క్వింటా మినుము ధరను రూ.7,300 నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు. మినుమును శుభ్రం చేయడం, కాటా ఖర్చుల కింద వంద రూపాయలు, రవాణా, హమాలీల ఖర్చుల కింద మరో వంద రూపాయలు, తెనాలి, గుంటూరులోని మార్కెట్‌లలో దళారీలకు క్వింటాకు కమీషన్ పేరుతో పదిహేను రూపాయలుగా చూపి రూ.215 మినహాయిస్తున్నారు. అన్ని ఖర్చులు పోను క్వింటా మినుముకు రూ.7,085 రైతులకు ఇస్తున్నారు.

ధాన్యం రైతుల అవస్థలు

జిల్లాలో గతేడాది భారీ వర్షాల కారణంగా మొదటి విడత సాగు చేసిన ముతక రకాల వరి వంగడాలకు చెందిన పైరు రోజుల తరబడి నీటిలోనే ఉండి చనిపోయింది. దీంతో రెండో విడతగా 140 రోజుల వ్యవధిలో కోతకు వచ్చే బీపీటీ-5204 రకం వరి వంగడాన్ని రైతులు సాగు చేశారు. ఈ ధాన్యాన్ని హైదరాబాద్‌కు మిగతా 8లో..

విజయ డెయిరీ డైరెక్టర్ల ఎన్నిక ఏకగ్రీవం

- డైరెక్టర్లుగా వెంకట నగేశ్, రామారావు, వాణిశ్రీ
- అభినందలు తెలిపిన పాలకవర్గం, అధికారులు



ఏకగ్రీవమైన డైరెక్టర్లను సత్కరిస్తున్న విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు తదితరులు

చిట్టినగర్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సమితి (విజయ డెయిరీ) పాలక వర్గంలో డైరెక్టర్ల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. మూడు డైరెక్టర్ పదవులకు నాలుగు నామినేషన్లు వచ్చాయి. మంగళవారం ఒక అభ్యర్థి తన నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో పోటీలో ముగ్గురు అభ్యర్థులే మిగిలారు. మూడు పదవులకు ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎల్.గురునాథం ప్రకటించారు. జనరల్ కేటగిరిలోని రెండు పదవులకు పెడన మండలం పెనుమల్లికి చెందిన అర్జా వెంకట నగేశ్, వత్సవాయి మండలం భీమవరానికి చెందిన యింజం రామారావు, మహిళా కేటగిరిలో విస్సన్నపేటకు చెందిన నెక్కళపు వాణిశ్రీ విజయ డెయిరీ డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల మిగతా 8లో..



అరుదైన గౌరవం

- **ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఇద్దరు అధ్యాపకులను వరించిన జాతీయ అవార్డులు**
- **ప్రొఫెసర్ డాక్టర్ అయ్యర్ విజయలక్ష్మి, మెండా దేవానంద్ కుమార్‌కు అభినందనల వెల్లువ**



విజయలక్ష్మి



దేవానంద్ కుమార్

విజయవాడ/మైలవరం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణా జిల్లాకు అరుదైన గౌరవం దక్కింది. ఇద్దరు అధ్యాపకులకు జాతీయ ఉత్తమ అధ్యాపకుల అవార్డులు లభించాయి. నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ అయ్యర్ కె.విజయలక్ష్మికి సస్టైనబులిటీ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విభాగంలో అవార్డు వచ్చింది. ఈమె తమిళనాడుకు చెందిన వారు. తమిళం, హిందీ, ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడగలరు. రెండేళ్లుగా నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో మిగతా 8లో..

తొమ్మిది మంది రెవెన్యూ ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు

- **2020 ఏసీబీ నివేదికపై ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం**
- **వీరిలో తహసీల్దార్ కట్టా వెంకట శివయ్య, ఇతర ఉద్యోగులు**

మచిలీపట్నం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): తోట్లవల్లూరు మండలంలో పనిచేస్తూ అక్రమాలకు పాల్పడిన తహసీల్దార్‌తో పాటు మరో ఎనిమిది మంది రెవెన్యూ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశిస్తూ ప్రభుత్వం మంగళవారం జీవోఎంఎస్ నెంబరు 287ను జారీ చేసింది. తోట్లవల్లూరు మండల తహసీల్దార్, సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తూ నగదు వసూళ్లకు పాల్పడుతున్నారనే అంశంపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు అందింది. దీంతో ఏసీబీ అధికారులు 2020, జనవరి 24వ తేదీన తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది వద్ద లెక్కలు చెప్పని నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ అంశంపై ఏసీబీ అధికారులు ప్రభుత్వానికి నివేదికను అందజేశారు. ఈ నివేదిక ప్రకారం అప్పట్లో తోట్లవల్లూరు తహసీల్దార్‌గా పనిచేస్తున్న కట్టా వెంకట శివయ్య, డిప్యూటీ తహసీల్దార్ వేమూరి సాయిమహేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పులివర్తి రవికిషోర్, జూనియర్ అసిస్టెంట్ కొంగితాల శివరామకృష్ణ, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ వీఎంపీ జ్యోతి, వీఆర్వోలు కాండ్ర వీరాస్వామి, చౌటపల్లి శ్రీను, మిగతా 8లో..

29 వరకు బార్‌లకు దరఖాస్తుల స్వీకరణ

మచిలీపట్నం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): నూతన బార్ పాలసీ 2025-28లో భాగంగా ఈ నెల 29వ తేదీ సాయంత్రం ఆరు గంటల వరకు బార్‌లకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు జిల్లా ఎక్సైజ్ కార్యాలయ సూపరింటెండెంట్ జి.గంగాధరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీన ఉదయం ఎనిమిది గంటలకు కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో బార్‌లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం డ్రా తీయనున్నట్లు పేర్కొన్నారు.

అమ్ముకోవడానికేనా..?

- జిల్లా మలేరియా కార్యాలయం నుంచి గుట్టుగా అంబులెన్స్ తరలింపు
- పార్కింగ్‌తో ఇబ్బందిగా ఉందని చందన గ్రాండ్ లేఖ
- సంతకం చేసిన కృష్ణాజిల్లా అధికారి

10

పూజకు వేళాయె..

» పందిళ్లకు తరలిన గణనాథులు » ఊరూ.. వాడా.. చవితి సందడి

» కిక్కిరిసిన వీధులు » ఆకాశాన్నంటిన పూల ధరలు



క్రేన్‌తో తరలిస్తున్న భారీ విగ్రహం



పూజకు సిద్ధం చేసిన గణనాథులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీ) : గణేష్ చతుర్థి వేడుకలకు సర్వం సిద్ధమైంది. విజయవాడ నగరంతో పాటు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు చవితి సందడితో మారుమోగుతున్నాయి. గణేశ నవరాత్రులను పురస్కరించుకుని ఇష్టదైవం గణపతికి పూజాది కార్యక్రమాలు నిర్వహించేందుకు భక్తులు సమాయత్తమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం నుంచే పత్రిళ్ల క్రయవిక్రయాలు జోరందుకున్నాయి. మరోవైపు గణపతి విగ్రహాలను పందిళ్లకు తరలించే పనిలో యువత నిమగ్నమైంది. నగర శివారులోని ఎనికేపాడు, మామిడిపాకలు, నున్న, పోరంకి ప్రాంతాల నుంచి కొనుగోలు చేసిన భారీ గణనాథుల విగ్రహాలను క్రేన్ల సాయంతో వాహనంలోకి ఎక్కించి పందిళ్లకు తరలిస్తున్నారు.

పుర వీధుల్లో కోలాహలం

చవితి పూజా కార్యక్రమాల్లో పూలు, పండ్లు, పత్రిళ్లు ప్రధానమైనవి. గణనాథునికి పత్రిళ్లు, పూలు, పళ్లు సమర్పించడం సాంప్రదాయం. ఈ నేపథ్యంలో భక్తులకు అవసరమైన పత్రిళ్లు, పూలు, పండ్లు విక్రయదారులు మంగళవారం మధ్యాహ్నం నాటికే అందుబాటులోకి తెచ్చారు. నగరంలోని ప్రతి వీధిలోనూ విక్రయాలు జోరందుకున్నాయి. పటమట ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఆటోనగర్ బస్ టెర్మినల్ వరకు, హైస్కూల్ రోడ్డులో, రామవరప్పాడురింగ్, చుట్టుగుంట, సీతారామపురం, బీఆర్టీఎస్ రోడ్డు, గాంధీనగర్, సత్యనారాయణపురం, కృష్ణలంక రైతు మార్కెట్, వన్‌టౌన్ మార్కెట్ ప్రాంతాల్లో విక్రయాలు ఊపందుకున్నాయి. రోడ్డు పొడవునా దుకాణాలు వెలిశాయి. ఆరోగ్యానికి మేలు చేకూర్చడంతో పాటు గణనాథునికి ఇష్టమైన వాకుడు, బృహతీపత్రం, మారేడు, గరికె, ఉమ్మెత్త, రేగు, ఉత్తరేణి, మర్రి, మామిడి, గన్నేరు, నిమ్మ, దాడిమీపత్రం, మరువం, మరువకపత్రం, వావిలి, సన్నజాజి, గండకీపత్రం, జమ్మి, రావి, మద్ది, తెల్లజిల్లేడు పత్రాలను విక్రయానికి ఉంచారు. వీటన్నింటినీ కలిపి కట్ట రూ.50 నుంచి రూ.100 వరకు విక్రయిస్తున్నారు. వీటితో పాటు పూజా మండపం అలంకరణ కోసం అరటి, కొబ్బరి, తాటి ఆకులను అందుబాటులోకి తెచ్చారు. చవితి పూజకు ఉపయోగించే ప్రతి ఆకు మానవాళి ఆరోగ్యదాయనిగానే ఉంటుంది. పాలు, పసరు స్రవించే ఈ ఆకులు మృత్యుంజయ కారకాలని, ఊపిరితిత్తులను శుద్ధిచేసి శ్వాసను మెరుగుపర్చుతాయని జీవశాస్త్రం చెబుతోంది. గజముఖుడైన వినాయకుడు అంకుశం లాంటి తన తొండంతో మన మనస్సులో పేరుకుపోయిన కల్మషభావాలను తొలగించాలని మొక్కుతూ పత్రిళ్లను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. అదేవిధంగా స్వామి వారికి నైవేద్యంగా సమర్పించేందుకు మామిడి, అరటి, జామ, ఎలక్కాయ, బత్తాయి, యాపిల్, ఉమ్మెత్త, మారెడు, సీతాఫలం, దానిమ్మ, సపోటా, పనస, మొక్కజొన్న, జామ తదితర పండ్లను కొనుగోలు చేసేందుకు భక్తులు రావడంతో నగర వీధులన్నీ కోలాహలంగా తయారయ్యాయి. పండ్ల సెట్ మొత్తాన్ని రూ.100 నుంచి రూ.150 వరకు విక్రయిస్తున్నారు. ఇదే ప్రాంతాల్లో మట్టి గణపతి ప్రతిమలను విక్రయిస్తున్నారు.



కిక్కిరిసిన పూలమార్కెట్

విఘ్నేశ్వరుడి అలంకరణకు, పూజలో మల్లె, చామంతి, మందార, బంతి, తెల్లజిల్లేడు, శంఖుపుష్పం, తెల్ల, ఎర్ర, పసుపు గన్నేరు, బొండుమల్లి, తామర, కలువ పుష్పాల విక్రయాలతో విజయవాడలోని కాళేశ్వరరావు మార్కెట్ కిక్కిరిసింది. ప్రతిఒక్కరూ పూజాది కార్యక్రమాల్లో తప్పనిసరిగా వీటిని ఉపయోగించడం ఆచారం కావడంతో పూలకు డిమాండ్ అమాంతం పెరిగింది. కేజీ చామంతి రూ.1,200, బంతి రూ.700, మల్లె రూ.2వేలు హోల్‌సేల్‌గా విక్రయాలు జరుపుతున్నారు. మిగిలిన పుష్పాలు ధరలు కాస్త అందుబాటులోనే ఉన్నాయి.









విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డులో..





కాళేశ్వరరావు పూల మార్కెట్

గణేశ నిమజ్జనానికి ఏర్పాట్లు

» నగరపాలక కమిషనర్ ధ్యానచంద్ర

వన్‌టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : వినాయక చవితి సందర్భంగా కృష్ణానదిలో గణేశ నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. మంగళవారం పర్యటనలో భాగంగా సీతమ్మవారి పాదాలు, వన్‌టౌన్, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, ఎంజీ రోడ్డు తదితర ప్రాంతాలను ఏర్పాట్లను పరిశీలించారు. వినాయక నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. భారీ విగ్రహాలను సీతమ్మవారి పాదాల వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లను పూర్తి చేయాలని, చిన్న విగ్రహాల కోసం ప్రత్యేకంగా టాంకర్‌ను ఏర్పాటు చేసి ఇంటి వద్దనే టాంకర్‌లో నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకోవాలని, కాలువల వద్ద కేవలం వినాయకుని మాత్రమే నిమజ్జనం చేసి, ఆకులు పూలను వేసేందుకు ప్రత్యేక డస్ట్‌బిన్స్ ఏర్పాటుచేసి వాటిని తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు సహకరించి పెద్ద విగ్రహాలను కేవలం సీతమ్మవారి పాదాల వద్ద ఏర్పాటుచేసిన పాయింట్లోనే నిమజ్జనం చేయించాలని కోరారు. ప్రజలందరూ పర్యావరణహిత వినాయకుడిని పూజకు వినియోగించి సహకరించాలని విన్నవించారు. పర్యటనలో చీఫ్ సిటీప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాసరెడ్డి, జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బాబు శ్రీనివాస్, జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణానదిలో గణేశ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజలకు సకల శుభాలు కలగాలి

» ఎంపీ కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు



వన్‌టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో ఇంటింటా శుభాలు, విజయాలు కలగాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నిండేలా దీవెనలు లభించాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షిస్తూ.. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎంపీ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విఘ్నాలు తొలగిపోవాలని విఘ్నేశ్వరుని పూజించడం ద్వారా అందరి జీవితాల్లో కష్టాలు తొలగి సకల శుభాలు కలగాలని, వినాయక చవితి పర్వదినం ప్రజలకు ఆనందం నింపాలని, ప్రతి ఇంటిలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా గణనాథుడు ఆశీర్వదించాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ కల్పించడానికి రూ.25 కోట్లు మంజూరు చేసేందుకు చొరవ చూపిన మంత్రి నారాలోకేశ్‌కు, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.



వరి సాగుకు నీరు విడుదల చేస్తున్న మాజీ సర్పంచ్, రైతులు

దీవుల్లో వరి సాగుకు నీరు విడుదల

నాగాయలంక, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎదురుమొండి, నాచుగుంట పంచాయతీల గ్రామాల్లోని వరిసాగుకు సొంతగా ఏర్పాటు చేసుకున్న ఐదు పంపుల ద్వారా కృష్ణానది నుంచి మంగళవారం నీటిని విడుదల చేశారు. ఐదు పంపుసెట్లను గ్రామ కమిటీ ఏర్పాటు చేసుకోగా, మాజీ సర్పంచ్ నాయుడు బాబూరావు, రైతులు మోటార్ స్విచ్‌లను ఆన్‌చేసి నీటిని విడుదల చేశారు. ఎదురుమొండి, నాచుగుంట గ్రామాల్లో సుమారు 1000 ఎకరాలకుపైగా వరి సాగవుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మానసిక వేదన కలిగించినందుకు రూ. 30 వేలు చెల్లించండి

» - టీవీఎస్ షోరూం డీలర్‌కు జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశం

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : నూతనంగా కొనుగోలు చేసిన ద్విచక్ర వాహనం రిపేరు చేయడంలో జాప్యం చేసినందుకుగాను రూ. 25 వేలు, ఖర్చులకు రూ. 5వేలు చెల్లించాలని మచిలీపట్నం కాసా మోటార్స్ టీవీఎస్ షోరూం డీలర్‌ను కృష్ణాజిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశించింది. వివరాల్లోకి వెళితే.. పెడన మండలానికి చెందిన కర్రా జాన్‌రాజు టీవీఎస్ షోరూంలో జూపిటర్ మోపెడ్‌ను 2024 ఏప్రిల్ 9న రూ.లక్షా 6 వేలకు కొనుగోలు చేశాడు. అయితే నెలరోజులకే వాహనం డిజిటల్ మీటర్ పనిచేయకపోవడంతో షోరూం సర్వీసు సెంటర్‌కు ఇచ్చాడు. 15 రోజుల్లో ఇస్తామని చెప్పినప్పటికీ 15 నెలలు గడిచినా రిపేరు చేసి ఇవ్వకపోవడంతో బాధితుడు మచిలీపట్నం వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. కమిషన్ అధ్యక్షుడు నందిపాటి పద్మారెడ్డి, మహిళా సభ్యురాలు శ్రీలక్ష్మి కేసు పూర్వాపరాలను పరిశీలించి వాహనానికి కొత్త డిజిటల్ మీటర్‌ను అమర్చి 15నెలల వారంటీ పెంచి ఫిర్యాదుదారుడికి అప్పగించాలని, అతడికి మానసిక వేదన కలిగించినందుకు రూ. 25 వేలు, ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు చెల్లించాలని తీర్పు ఇచ్చారు. ఈ తీర్పు 30 రోజుల్లో అమలు చేయాలని పేర్కొన్నారు.

భక్తులకు సౌకర్యంగా దసరా ఏర్పాట్లు

» దుర్గగుడి ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా దసరా మహోత్సవాల ఏర్పాట్లను వేగవంతం చేయాలని దుర్గగుడి ఈవో వీకే శీనానాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పలు విభాగాల అధికారులతో కలిసి దేవస్థానంలో జరుగుతున్న దసరా ఏర్పాట్లను, అన్నదాన విభాగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఘాట్ రోడ్డులో వాహనాల పార్కింగ్‌ను పరిశీలించి భక్తులకు అసౌకర్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సామాన్య భక్తుల సెల్‌ఫోన్లు భద్రపరచుకోవటంతో పాటు వీఐపీలకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. ఘాట్‌రోడ్డులో తక్షణమే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. కుమ్మరిపాలెం సెంటర్ వైపు నుంచి వచ్చే భక్తులకు దుర్గాఘాట్ ఎదురుగా ఉన్న సబ్‌వేను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కనకదుర్గానగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఎలివేటెడ్ క్యూ ప్రాంతంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు వేదిక ఏర్పాటు చేయాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బీటీ రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం అన్నదాన విభాగాన్ని పరిశీలించి బయోమెట్రిక్ ద్వారా ఎంతమంది భక్తులు అన్నప్రసాదం స్వీకరిస్తున్నారని సంబంధిత విభాగ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు.



ఘాట్ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఈవో

● పర్యావరణ పరిరక్షణలో భాగంగా కనకదుర్గానగర్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఈవో మట్టివిగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరారు.

● మహామండపం 4వ అంతస్తులో దసరా మహోత్సవాలను పురస్కరించుకుని ఈవో 9 అండ్ 9 సాఫ్ట్‌వేర్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాలలో టెక్నాలజీ వినియోగం, టిక్కెట్ల కౌంటర్ల ఏర్పాటు కోసం చేపట్టవలసిన ప్రణాళికలు తదితర అంశాలపై చర్చించారు.



అన్న ప్రసాదం స్వీకరిస్తున్న ఈవో శీనానాయక్



ఎంపీ బాలశౌరిని కలిసిన నాయకులు

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

ఎంపీ బౌలశౌరిని కోరిన టీడీపీ నాయకులు

ఉయ్యూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు మంగళవారం ఎంపీ బాల శౌరిని కోరారు. జబర్లపూడి, సాయిపురం, ముదునూరు సర్పంచ్‌లు సూరప నేని వరప్రసాద్, జాన్‌బాషా, వెంకట నాగలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షు డు కుటుంబరావు, కలవపాముల పీఏసీఎస్ ఛైర్మన్ మల్లేశ్వరరావు, జ్ఞాన శేఖర్, పలువురు నాయకులు మంగళవారం విజయవాడలో ఎంపీని కలసి నిధులు కేటాయించాలని కోరారు. తాడంకి వద్ద అండర్‌పాస్, మర్రివాడ వద్ద రైవస్‌కాల్వపై వంతెన, రోడ్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి సహకరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు జబర్లపూడి సర్పంచ్ తెలిపారు.

నకిలీ లైసెన్స్‌తో ఎరువులు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

ఉయ్యూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కలవపాములలో నకిలీ లైసెన్స్ పత్రాలతో ఎరువులు అమ్ముతున్న ఇద్దరిని మంగళవారం అరెస్టు చేసినట్టు కంకిపాడు ఇన్‌చార్జ్ సీఐ టీవీవీ రామారావు తెలిపారు. కలవపాముల దూబ ఎస్సీ కాలనీకి చెందిన కొల్లెం దిలీప్, పవన్‌కుమార్ నకిలీ లైసెన్స్ సృష్టించి అక్రమంగా ఎరువుల దుకాణం నడుపుతున్నట్టు సమాచారం మేరకు ఏవో, రెవెన్యూ అధికారులు ఆకస్మికంగా దాడిచేసి షాపు అక్రమంగా నిర్వహిస్తున్నట్లు గమనించి వారిపై తగుచర్యల నిమిత్తం ఉయ్యూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో చేసిన ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రూరల్ ఎస్సై సురేశ్‌బాబు నకిలీపత్రాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్ తదితర మౌలికసదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర మాల మహానాడు వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు అన్నారు. సిరివాడలో రూ.8లక్షల ఎంపీపీ నిధులు, రూ.3లక్షల జైల్ ఇండియా లిమిటెడ్ వారి సీఎస్సార్ నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి బోరు, ఆర్వో ప్లాంట్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ప్రజలకు సురక్షిత తాగునీరు సరఫరా చేసేలా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎంపీ బాలశౌరి అందించిన సహకారానికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రినాథ్, పంచాయతీ కార్యదర్శి రోహిత్, వీఆర్వో మోహనరావు, పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌లు కొలకలేటి రామాంజనేయులు, మాదాల శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షుడు వడ్డి శివ నాగేశ్వరరావు, నీలం సంసోను, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

పెనమలూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను కూటమి నాయకులు పెనమలూరులో మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మారుమూడి ధనకోటేశ్వరరావు, తోటకూర ఉద యభాస్కర్, చిగురుపాటి శ్రీనివాసరావు, షేక్ సైదులు, సుభాని, రామకృష్ణ, ప్రసాద్, సతీశ్, వీఆర్వో కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : క్యూఆర్‌కోడ్ కలిగి ఉన్న స్మార్ట్ కార్డులతో పేదలకు రేషన్ పంపిణీ సులభతరంతో పాటు బయోమెట్రిక్ లాంటి సమస్యలు తొలగిపోతాయని ఎన్ఎస్ ఎల్పీ ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, లంక సురేంద్ర మోహన బెనర్జీ వేర్వేరు కార్యక్రమాల్లో అన్నారు. రంగ్నగూడెం, రేమల్లె, వేలేరు, బొమ్ములూరు, వీరవల్లి, ఉమామహేశ్వరపురం, తదితర గ్రామాల్లో తెల్లరేషన్ కార్డుదారులకు మంజూరైన నూతన స్మార్ట్ కార్డులను రెవిన్యూసిబ్బందితో కలిసి మంగళవారం అందజేశారు. వీరవల్లిలో సర్పంచ్ పిల్లా అనిత, పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ కలపాల నాని, మండాది రవీంద్ర, ఎంపీటీసీ అమృతపల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. వేలేరు పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రైతు సమాఖ్య కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, కాజ సురేష్, రాచప్రోలు సతీష్, గోళ్ల శివనాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. బొమ్ములూరులో గండేపూడి నితీష్, ఉమామహేశ్వరపురంలో మార్కెట్ యార్ట్ డైరెక్టర్ ఆర్నేపల్లి రామలక్ష్మి, గండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బనకచర్లతో రాయలసీమకు ఎలాంటి ప్రయోజనం లేదు

» రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపేయండి

» విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు

గాంధీనగర్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుతో రాయలసీమకు ఐదు పైసల లాభం లేదని ఈ ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్ర ప్రజల మెడకు గుదిబండలా మారుతుందని విశ్రాంత ఐపీఎస్ అధికారి, ఆలోచనాపరుల వేదిక నేత ఏబీ వెంకటేశ్వరరావు విమర్శించారు. 'ప్రాజెక్టులు ప్రజల కోసం నిర్మించాలి' నినాదంతో ఆలోచనాపరుల వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి ఆరురోజులపాటు శ్రీశైలం జలాశయం ఆధారంగా నిర్మాణంలో ఉన్న, నిర్మించిన ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, రైతులు, స్వచ్ఛంద, ప్రజా సంఘాలు, నిపుణులతో చర్చించామన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. రాయలసీమకు నీటి లభ్యత కరువు లేదని, నీటి పారుదల కరువు మాత్రమే ఉందన్నారు. రూ.82 వేల కోట్ల చిత్తు లెక్కతో ప్రతిపాదిస్తున్న పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును విరమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూ. 3 వేల కోట్లు వృథా అయ్యే గత ప్రభుత్వం చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఇంతటితో నిలుపుదల చేయాలన్నారు. దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ స్టే కూడా విధించిందని గుర్తుచేశారు. ఇప్పటికే ఖర్చు చేసిన రూ.750 కోట్లను రుషికొండ పద్దులో కలిపేయండని ఎద్దేవా చేశారు. గత వైసీపీ ప్రభుత్వం నీటిపారుదల రంగాన్ని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయడం సమంజసమన్నారు. రాష్ట్రంలో శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటి ప్రాజెక్టుల విశ్లేషకుడు టి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సముద్రం పాలయ్యే నీటిని సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. రైతుసేవ సంస్థ అధ్యక్షుడు అక్కినేని ప్రసాద్ పాల్గొన్నారు.

మత్తు అనర్థాలపై అవగాహన

విజయవాడ రూరల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : నున్న జడ్పీ హైస్కూల్‌లో మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు మంగళ వారం నిర్వహించారు. నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం సభ్యులు స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా మత్తు పదార్థాలు తీసుకోవడం వలన వచ్చే దుష్పరిణామాలను వివరించారు. బాలభవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్లమూడి శేఖర్‌బాబు, మానసిక వికాస కేంద్రం జోనల్ కో-ఆర్డినేటర్లు కె. ప్రియాంక, ఎస్‌కె. నజ్మా, ఎస్. దేవమణి, హెచ్‌ఎం రవిప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలవపాముల పీఏసీఎస్‌లో రికార్డుల తనిఖీ

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

ఉయ్యూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : కలవపాముల పీఏసీఎస్‌లో రికార్డుల తనిఖీ మంగళవారం అధికారుల బృందం తనిఖీ చేపట్టింది. సంఘంలో యూరియా అమ్మకాలు, ఇతర అంశాల్లో అవకతవకలు జరిగాయాని రైతుల ఆరోపణలు, బిల్లుల్లో దిద్దులాట, తీసుకోని రైతుల పేరిట డూప్లికేట్ బిల్లులో ఒకో రైతుపేరున 20 బస్తాలు తీసుకున్నట్టు చూపించడంపై ఆంధ్రజ్యోతిలో 'ఎవరికి ఎంత ఇచ్చారో' శీర్షికన సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఏవో బి.నిస్సీ గ్రేస్, పౌరసరఫరాల శాఖ డీటీ ప్రధాన్ రికార్డులు తనిఖీ చేశారు.

మదర్ థెరిస్సా జీవితం ఆదర్శనీయం

గన్నవరం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మదర్‌థెరిస్సా జీవితం అందరికి ఆదర్శనీయమని నవభారత్ హైస్కూల్ ప్రిన్సిపాల్ షేక్ ఇమాం అన్నారు. మండలంలోని ముస్తాబాద నవభారత్ హైస్కూల్‌లో మదర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెనమలూరు

● పెనమలూరు ● గన్నవరం



బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	115, 124, 135
చికెన్ విత్ స్కిన్	220
చికెన్ స్కిన్‌లెస్	230
నెక్ కోడిగుడ్ల ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ. 550	

పిన్నమనేనిలో వర్క్‌షాప్ 29న

గన్నవరం : మండలంలోని చిన అవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల డిపార్టుమెంట్ ఆఫ్ ఫాథాలజీ, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ ఆధ్వర్యంలో ఈ నెల 29న వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ జనరల్ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు తెలిపారు.



జంక్షన్‌లో రద్దీగా వినాయక పూజా సామగ్రి దుకాణాలు.. ఆకట్టుకుంటున్న మారేడు కాయలు

పత్రి అమ్మకాలతో పండుగ సందడి

హనుమాన్‌జంక్షన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : వినాయకవ్రతం పూజా సామగ్రి దుకాణాలతో రెండు జిల్లాల సరిహద్దు జంక్షన్‌లో మంగళవారం సందడి నెలకొంది. బుధవారం వినాయక చవిత పర్వదినం కావడంతో దుకాణాలు సందడిగా మారాయి. పాలవెల్లి, పండ్లు, పువ్వులు, వ్రతానికి వినియోగించే పత్రి దుకాణాలతో సందడిగా మారింది. గ్రామీణ ప్రాంతాల నుంచి వినాయక పత్రి, మట్టి ప్రతిమలు అధిక సంఖ్యలో వచ్చి విక్రయాలు సాగించారు. వ్యవసాయ కూలీలకు వినాయక చవితి ఉపాధి మార్గంగా నిలిచింది. పండుగ సందర్భంగా పువ్వులు ధర ఆకాశాన్ని అంటాయి. బంతి, చేమంతి, గులాబీ పూల ధర కిలో రూ. 200లు పలకడం గమనార్హం. మల్లవల్లి గ్రామం నుంచి కొంత మంది వ్యవసాయ కూలీలు ప్రతితో పాటు తెచ్చిన పెద్దసైజు మారేడు కాయలు ఆకర్షణీయంగా నిలిచాయి.

కంకిపాడు : వినాయక చవితి సందర్భంగా పూజా సామగ్రి కొనుగోలు దారులతో కంకిపాడు సెంటర్ కిటకిటలాడింది. వినాయకుని మట్టి బొమ్మలతో పాటు ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో ఏర్పాటు చేసిన బొమ్మలు కొనుగోలు చేసేం దుకు భక్తులు క్యూ కట్టారు. ప్రతి ఇంట వినాయకుని విగ్రహం ఏర్పాటు చేసుకునేందుకు భక్తులు సిద్ధమవుతారు. ఎటువంటి ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారు.

అయ్యప్పస్వామి ఆలయానికి రూ. 5 లక్షల విరాళం

హనుమాన్‌జంక్షన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): బాపులపాడు శివాలయం ప్రాంగణంలో నూతనంగా చేపట్టిన అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన ఫైనాన్స్ వ్యాపారి తుమ్మల నారాయణరావు రూ.5లక్షలు విరాళం అందజేశారు. మంగళవారం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గూడవల్లి చిన్నాకు అందించారు.



మట్టి వినాయక ప్రతిమల పంపిణీ


జనసేన నాయకులతో కలిసి గణేష్ ప్రతిమలను పంపిణీ చేస్తున్న చలసాని ఆంజనేయులు

హనుమాన్‌జంక్షన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : స్థానిక అభయాంజనేయ దేవస్థానం వద్ద జనసేన నాయకులతో కలిసి విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు తన సొంత నిధులతో ప్రజలకు 500 మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు, అహమ్మద్, జయరాణి టీడీపీ నాయకులు నందిగం స్వామి, యలమంచిలి శ్రీరామచంద్రమూర్తి పాలకేంద్రం మేనేజర్ హరి బాబు, విజయ డెయిరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ● స్థానిక జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో జనసేన జంక్షన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 500 వినాయక ప్రతిమలు ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు.

కానూరు: కానూరులోని సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా సిద్ధార్థ అకాడమి కార్యదర్శి పి. లక్ష్మణరావు మట్టి వినాయకుని విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్‌చాన్సలర్ పి. వెంకటేశ్వరరావు, ప్రో. వీసీ ఏవీ రత్న ప్రసాద్, రిజిస్ట్రార్ ఎం. రవిచంద్, ఎన్ ఎస్ఎస్ అధికారులు జె. శివరాంప్రసాద్, ఎ. వేణు గోపాలరెడ్డి పాల్గొన్నారు.

ఉయ్యూరు : మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడదామని సుధీర్ టింబర్ డిపో అధినేత, వాకర్స్ అసోసియేషన్ జిల్లా మాజీ గవర్నర్ నూకల సాంబశివరావు అన్నారు. వినాయక చవితి పురస్కరించుకుని మట్టితో చేసిన వినాయక ప్రతిమలను మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. మండల పరిధి 11 గ్రామాల్లో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి ఆధ్వర్యంలో 7వేల మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ కొండా ప్రవీణ్, వెనిగళ్ల కుటుంబరావు, సజ్జా మధు, వేమూరు శ్రీనివాసరావు, కొడాలి రవి, హరీశ్ తదితరులు పాల్గొని సేవలందించారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

హనుమాన్‌జంక్షన్ రూరల్: రంగయ్యప్పారావుపేటలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి దాతలు అందించిన సహకారం అభినందనీయమని కోశాధికారి పరుచూరి సుకన్య తెలిపారు. రంగయ్యప్పారావపేట గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రులు పరుచూరి వెంకట్రావు, ప్రవీణ్ సోదరులు తమ తండ్రి పరుచూరి రాధాకృష్ణమూర్తి జ్ఞాపకార్థం రూ.1,25,000 విరాళం అందజేశారు. స్వామి వారి అభరణాలు ఇతర విలువైన వస్తువులు భద్రపరచే లాకర్, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఈ విరాళం నిధులు వెచ్చించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.





ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

PLOT FOR SALE

» 150 చ.గ. నుండి 1200 చ.గ. ప్లాట్స్ అమ్మకం. చ.గ.5,000/- నుండి 1,30,000/- గూడవల్లి, గన్నవరం దగ్గర, పోరంకి, కంకిపాడు విజయవాడ సిటీ & అమరావతి సిటీ M.P.Developers: ✆ 94944 03040
AJB-76

FLAT FOR SALE

» జగ్గయ్యపేట - కోదాడ రోడ్డు, హీరో హోండా షోరూమ్ వెనుక, హై హోమ్ అపార్ట్మెంట్ నందు (ఫ్లాట్ నెం. 305) 3BHK - 1320 S.Ft ఫ్లాట్ అమ్మకం. Car పార్కింగ్, 100 అడుగులు UD ఫేస్: 78934 31395
AJB-1047

HOUSE FOR SALE

» ప్రసాదంపాడు నందు 55 చ.గ. స్థలములో గ్రౌండ్ ఫస్ట్ సెకండ్ ఫ్లోర్స్ గల 3 అంస్థుల బిల్డింగు అమ్మకము. గ్రౌండ్ ఫ్లోర్‌లో 3 షాపులు అద్దె. PER MONTH 27,000/-, రేటు 55 లక్షలు. ✆ 76720 94576
AJB- 152

EDUCATION

» PRABHAS COLLEGES, VJA: REGULAR/DIST/ONLINE: MBA, MCA, MA, M.Com, M.Sc., BCA, BBA, B.Sc., BA, ADMS. L.Dt.:10-8-2025. Ph: 99634 72800, 99634 72819, 94935 32525.
AJB-81

TO-LET COMMERCIAL



» విజయవాడ, గాంధీనగర్, హిందీ స్ట్రీట్ నందు 1500 SFT గల గ్రౌండ్ ఫ్లోర్ గూడౌన్ అద్దెకు కలదు. సంప్ర: 98480 83199, 98483 94395
AJB-209476

» విజయవాడ, కామయ్యతోపు, చలసాని నగర్, డా. గోపాళం శివన్నారాయణ హాస్పిటల్ ప్రక్క రోడ్డులో 3 అంతస్థుల బిల్డింగ్ అద్దెకు కలదు. సంప్ర. 63034 98345, 98481 02023
AJB - 209483

WANTED

» VJA, మధురానగర్ రైల్వేస్టేషన్ ఎదురు మా అడ్వర్టైజింగ్ ఏజెన్సీ నందు మార్కెటింగ్ & ఆఫీసు అసిస్టెంట్ (Male) & ఆఫీసు అసిస్టెంట్ (Female)గా (ఇంటర్ పాస్/ఫెయిల్) చేయుటకు అనుభవం గలవారు కావలెను. వయస్సు: 40-50 సం.లు. సంప్ర: సాయిప్రభు ఆర్ట్స్ ✆ 93484 82263, 93934 82263
AJB-209486

» కోటక్ బ్యాంకు అనుబంధ సంస్థలకు రిటైర్డ్, VRS, స్టేట్ మరియు సెంట్రల్ ఎంప్లాయీస్, గృహిణులు, టీచర్స్, రియల్ ఎస్టేట్ వారు కావలెను. వ: 35-70, Q: 10th, జీ: 12-15వేలు, సంప్ర॥ 9703812355
AJG-10274

24/7 అంబులెన్స్ సర్వీస్


» వేళంగణీమాత అంబులెన్స్ సర్వీస్: A/C వెంటిలేటర్ & రన్నింగ్ ఫ్రీజర్ బాక్స్ సదుపాయం కలదు. ఆల్ ఇండియా అంబులెన్స్ సర్వీస్ కలదు. ✆ 93911 15067, 88815 38888
AJB-209479

CHANGE OF NAME

» నేను అనగా భారత చంద్ర. నా యొక్క టెన్త్ క్లాస్ సర్టిఫికెట్‌లో భారత దుర్గారావు అని ఉంది. నా ఎల్ఐసి పాలసీలో భారత దుర్గారావు అని వ్రాయబడింది. భారత చంద్ర మరియు భారత దుర్గారావు అనేవి రెండు నా పేర్లే. నేను ఎల్ఐసి పాలసీలో నా పేరు భారత దుర్గారావు నుండి భారత చంద్రగా మార్చుకుంటున్నాను. ఈ విషయంపై ఏ వివాదం వచ్చినా నేనే బాధ్యుడిని.
AJB-209484

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, బట్టి వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి



మార్కెట్‌లో చవితి సందడి

- రద్దీగా మారిన కేఆర్ మార్కెట్
- ఆకాశాన్నంటుతున్న ధరలు
- మల్లెలు, జాజులు కేజీ రూ.1200
- కనకాంబరాలు కేజీ రూ.1000

వన్‌టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): వినాయకచవితి పండుగను పురస్కరించుకుని వీఎంసీ పూలమార్కెట్ మంగళవారం జనంతో కిటకిటలాడింది. పూల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. సామాన్యులు పూలు కొనాలంటేనే బెంబేలెత్తుతున్నారు. పూజ అంటేనే పూలుండాలి. దేవతలను ఆరాధించేటప్పుడు ఫలం, పుష్పం, తోయం అన్నారు. పండ్లు, పూలు, జలం, నైవేద్యానికి పొంగలి వంటి తీపి వస్తువులు, తదితరాలన్నీ సమకూర్చుకోవాలి. వినాయకచవితికి పూలు, పత్రి, పండ్లు తప్పనిసరిగా ఉండాలి. వినాయక ప్రతిమకు పాలీలు కట్టి పూలు, పత్రితో ప్రత్యేకంగా అలంకరిస్తారు. ప్రతి ఇంటిలో తప్పనిసరిగా వినాయక చవితి తొలి పండుగను అందరూ చేసుకుంటారు. అంతేకాకుండా వీధి వీధినా, వాడవాడలా వినాయక చవితి పందిళ్లు ఏర్పాటు చేసి అందులో రకరకాల వినాయక విగ్రహాలను ఉంచి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ముఖ్యంగా వివిధ రకాల పూల పంట తక్కువగా ఉండటంతో మార్కెట్‌లో కొన్ని రకాల పూలు కనిపించటం లేదు. దీంతో వ్యాపారులు పూల ధరలను అమాంతంగా పెంచేశారు. ముఖ్యంగా విజయవాడ పూల మార్కెట్‌లో ధరలు చూసి సామాన్యులు కొనేటట్టుగా లేదు. నాలుగు పూలు పెట్టి రూ.25 ఇవ్వమంటున్నారు. హోల్‌సేల్ ధరలకు వస్తే జాజులు, మల్లెలు కేజీ రూ.1200, కనకాంబరాలు కేజీ రూ.1000, గులాబీ, చామంతి కేజీ రూ.600, బంతిపూలు కేజీ రూ.300, హోల్‌సేల్ మార్కెట్‌లోనే పూల ధరలిలా ఉన్నాయి. పండుగ డిమాండ్‌ను పురస్కరించుకుని అమాంతంగా రేట్లను పెంచేయటంపై భక్తవర్గాల్లో విమర్శలకు దారితీసింది. పూలమార్కెట్ జనం రద్దీతో కిటకిటలాడింది. వీఎంసీ కార్యాలయం నుంచి పూలమార్కెట్ వరకు, పూలమార్కెట్ ఎదురుగా ఉన్న వంతెనపై జనం బారులు తీరారు.








కేఆర్ మార్కెట్ సెంటర్‌లో జనంతో రద్దీ

వన్‌టౌన్ కాశేశ్వరరావు మార్కెట్ వద్ద పూజ సామగ్రి కొనుగోలుకు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో జనం తరలిరావటంతో మార్కెట్ సెంటర్ కిటకిటలాడింది. గద్దబొమ్మ సెంటర్ నుంచి పోస్టాఫీస్ సెంటర్, వస్త్రలత సెంటర్ వద్ద పూజ సామాను కొనుగోలుతో జనం కిటకిటలాడారు. వివిధ రకాల పండ్లు, పత్రి, పాళీలు కొనుగోలు చేసేందుకు జనం తరలిరావటంతో ధరలు అమాంతంగా పెంచేశారు. పాళీలు రూ.50 నుంచి రూ.100 వరకు ధరలు పలుకుతున్నాయి. వినాయక చవితికి అతి ప్రాముఖ్యమైనది వివిధ రకాల పత్రి. పత్రి ధరలు కూడా విపరీతంగా పెంచేశారు. 21 రకాల మొక్కల పత్రిని ఉంచాలి. కానీ కొన్ని రకాల మొక్కల పత్రిని ఏర్పాటు చేసి దానినే అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

అమ్ముకోవడానికేనా..?

జిల్లా మలేరియా కార్యాలయం నుంచి గుట్టుగా అంబులెన్స్ తరలింపు

- ఏటీవోకు కాకుండా ప్రైవేటు ప్లేస్‌కు తరలించడంపై అనుమానం
- పార్కింగ్‌తో ఇబ్బందిగా ఉందని చందన గ్రాండ్ లేఖ
- లేఖపై ఎన్టీఆర్ జిల్లా అధికారి కాక కృష్ణాజిల్లా అధికారి సంతకం
- డీఎంహెచ్‌వోకు ఫిర్యాదు.. విచారణకు ఆదేశం




తరలించిన అంబులెన్స్ ఇదే..

ఆంధ్రజ్యోతి, విజయవాడ: జిల్లా మలేరియా హాస్పిటల్‌లో నిరుపయోగంగా ఉన్న అంబులెన్స్ తరలింపు వ్యవహారం వివాదాస్పదంగా మారింది. అధికారుల కనుసన్నల్లో కింది స్థాయి సిబ్బంది దీన్ని అమ్మేందుకు కదిలించారన్న తీవ్ర విమర్శలు వస్తున్నాయి. నగరంలోని లబ్బీపేటలో జిల్లా మలేరియా కార్యాలయం ఉంది. గంపలగూడెం ప్రైమరీ హాస్పిటల్‌లో వినియోగిస్తున్న అంబులెన్స్‌ను విజయవాడ మలేరియా విభాగానికి కొంతకాలం కిందట తరలించి మూలన పెట్టారు. ప్రస్తుతం వినియోగంలో లేదు. ఈ అంబులెన్స్‌ను కిందిస్థాయి సిబ్బంది ఒకరు ఇక్కడి నుంచి బయటకు కదిలించారు. దీంతో అంబులెన్స్ తరలింపు వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వ శాఖల్లోని పనిచేయని వాహనాలను ప్రైవేటు ప్లేస్‌లకు తరలించకూడదు. ఇలాంటి వాహనాలను తరలించటానికి రాష్ట్ర స్థాయిలో స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసు (ఎస్‌టీవో), జిల్లా స్థాయిలో అసిస్టెంట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ (ఏటీవో) ఉంటాయి. వాహనాన్ని కదిల్చితే వీటి దగ్గరికే తీసుకువెళ్లాలి. మలేరియా హాస్పిటల్ వద్ద ఉన్న అంబులెన్స్‌ను మాత్రం ఓటీవోకు తరలించకుండా ప్రైవేటు ప్లేస్‌కు తరలించారు. దీనిపై విమర్శలు రావటంతో పాటు డీఎంహెచ్‌వో సుహాసినికి ఫిర్యాదు కూడా వెళ్లటంతో ఆమె దీనిపై విచారణకు ఆదేశించారు. చందన గ్రాండ్ బట్టల దుకాణానికి వస్తున్న లారీలకు అడ్డుగా ఉండటంతో వారి విజ్ఞప్తి మేరకే తాత్కాలికంగా సిబ్బంది పక్కన పెట్టించారని జిల్లా మలేరియా అధికారి మోతిబాబు చెబుతున్నారు. ఇంతవరకు ఇలా ఉంటే చందన గ్రాండ్ యాజమాన్యం లేఖ రాసిన మాట వాస్తవమే. దీనిపై మచిలీపట్నం జిల్లా మలేరియా అధికారి రామారావు సంతకం చేయటం గమనార్హం. కండీషన్‌లో లేని అంబులెన్స్‌ను విజయవాడలోని అసిస్టెంట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ (ఏటీపీ)కి తరలించాల్సి ఉంటుంది. జిల్లా మలేరియా అధికారి సంతకం పడిన తర్వాత ఏటీవోకే వెళ్లాలి. కానీ, ఏటీవో కార్యాలయానికి కాకుండా వేరే ప్రాంతానికి తరలించారు. ఇది ఉద్దేశపూర్వకంగానే చేశారన్న విమర్శలు వస్తున్నాయి. చందన గ్రాండ్ యాజమాన్యం లేఖపై ఎన్టీఆర్ జిల్లా మలేరియా అధికారి సంతకం చేయాల్సి ఉండగా.. కృష్ణా జిల్లా మలేరియా అధికారి ఎలా సంతకం చేశారన్నది మిస్టరీగా మారింది. ఈ వ్యవహారంలో అధికారుల పాత్ర ఉందేమోనన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తప్పో, ఒప్పో ఈ వ్యవహారం డీఎంహెచ్‌వో దృష్టికి వెళ్లటంతో ఆమె విచారణకు ఆదేశించారు.

జిల్లా ఎన్నికల గోడౌన్‌కు పటిష్ఠ భద్రత

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టరేట్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌కు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశామని, నిత్యం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా విజయవాడ రూరల్ గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరిచే డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ, అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతుందన్నారు. గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్‌వో ఎం లక్ష్మీ నరసింహం, వై రామయ్య (టీడీపీ), వై ఆంజనేయరెడ్డి (వైసీపీ), కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ అధికారులు ఉన్నారు.

పర్యావరణ హితం 'అంకుర గణపతి'

- 10 వేల మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన రెవెన్యూ శాఖ



అమరావతి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మొక్కల పెంపకానికి పనికొచ్చేలా సీడ్ బౌల్‌తో కూడిన 10వేల అంకుర గణపతి విగ్రహాలను రెవెన్యూ శాఖ తయారు చేసింది. శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీసీఎల్ఏ జయలక్ష్మికి సీడ్ బౌల్ ఉన్న మట్టి విగ్రహాన్ని మంత్రి అనగాని వ్యక్తిగత కార్యదర్శి నాగేశ్వరరావు, సిబ్బంది అందించారు. తర్వాత సచివాలయం పరిధిలోని పలు శాఖల కార్యదర్శులు, విభాగ అధికారులు, సెక్షన్ల పరిధిలో విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ విగ్రహాలను నిమజ్జనం చేయాల్సిన అవసరం లేదని, దాన్ని ఇంట్లో ఉంచుకుంటే సీడ్ బౌల్‌లోనే మట్టి కరిగిపోయాక అందులో నుంచి మొక్క పెరుగుతుందని మంత్రి అనగాని వివరించారు. పర్యావరణ హితం, పచ్చదనాన్ని పెంచాలన్న ఉద్దేశంతో ఈ విగ్రహాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యారంగాన్ని దేశంలోనే

తొలిస్థానంలో నిలబెడతాం

- ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): విద్యారంగంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల వల్ల దేశంలోనే విద్యారంగాన్ని అగ్రస్థానంలో నిలబెడతామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో యువతకిచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహించినట్టు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయోపరిమితిని సడలించి అవకాశాలు కల్పించినట్టు తెలిపారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పనతోపాటు వారికి సరిపడ ఉపాధ్యాయులుంటేనే విద్యారంగం ముందుకు వెళుతుందని నమ్మిన మంత్రి లోకేశ్ ఆ దిశగా చర్యలు చేపట్టారన్నారు. ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఎన్నో సంస్కరణలు చేపట్టి నూతన వెలుగులు తెస్తున్న లోకేశ్ కృషిని కొనియాడారు. 14ఏళ్ల పాటు సీఎంగా పనిచేసిన చంద్రబాబు తన హయాంలో 13 డీఎస్సీలు నిర్వహించి 1.8 లక్షల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారన్నారు. కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ 14 నెలల్లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో 729 నాన్ టీచింగ్ పోస్టుల భర్తీతో పాటు 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించినట్టు చెప్పారు. 700 కోయ భారతి టీచర్ పోస్టుల భర్తీనే కాకుండా జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలను పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 476 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 3619 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ సేవలను పునరుద్ధరించినట్లు తెలిపారు. ఈ మెగా డీఎస్సీను ఆపేందుకు కోర్టుల్లో 24 కేసులు వేయించారని అవన్నీ తట్టుకొని డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేసిన ఘనత లోకేశ్‌కే దక్కుతుందన్నారు. ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి చివరి వరకు సాగదీసి 2024 ఎన్నికలకు ముందు కేవలం 6100 పోస్టులకు డీఎస్సీ విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేశారని ధ్వజమెత్తారు.

'డ్రగ్' ఫిర్యాదుపై విచారణ

విజయవాడ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులకు డ్రగ్స్ సరఫరా, కబడ్డీ పోటీల్లో మ్యాచ్ ఫిక్సింగ్‌కు సంబంధించి అందిన ఫిర్యాదులపై పోలీసులు విచారణ మొదలుపెట్టారు. ఫిర్యాదు చేసిన కబడ్డీ సంఘ మాజీ కార్యదర్శి కేపీ రావు, ఫిర్యాదు కాపీలో పేరున్న కబడ్డీ సంఘం కార్యదర్శి శ్రీకాంత్‌ను పటమట ఇన్‌స్పెక్టర్ వీ పవన్‌కిషోర్ పిలిపించారు. ఇద్దరినీ ముఖాముఖిగా విచారించారు. తాను చేసిన ఫిర్యాదుకు సంబంధించిన ఆధారాలున్నాయని కేపీ రావు చెప్పినట్టు తెలిసింది. తాను ఎలాంటి తప్పు చేయలేదని ఏ విచారణకైనా సహకరిస్తానని శ్రీకాంత్ చెప్పినట్టు తెలిసింది.

వాస్తవం లేదు'

క్రీడాకారులకు డ్రగ్స్ సరఫరాపై జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి వై శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. శ్రీకాంత్‌తో పాటు మరికొంతమంది క్రీడాకారులపై సంఘం మాజీ కార్యదర్శి కేపీ రావు పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. డ్రగ్స్, మ్యాచ్‌ఫిక్సింగ్, బెట్టింగ్‌లో రావు చేసిన ఆరోపణలు అవాస్తవమని ఖండించారు. ఎలాంటి విచారణకైనా సిద్ధంగా ఉన్నానన్నారు.

తిరుపతమ్మ ఆలయ హుండీల ఆదాయం రూ.94లక్షలు



తిరుపతమ్మ దేవస్థానంలో నగదు లెక్కిస్తున్న దేవదాయ శాఖ సిబ్బంది

పెనుగంచిప్రోలు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): తిరుపతమ్మ అమ్మవారికి భక్తులు 79 రోజుల నుంచి సమర్పించిన కానుకలను దేవదాయ ధర్మాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ నటరాజ షణ్ముగం పర్యవేక్షణలో మంగళవారం హుండీలను లెక్కించారు. 94 లక్షల 58,4507 రూపాయల నగదు, 158 గ్రాముల బంగారం, కేజీ 280 గ్రాముల వెండి, యూఎస్ఏ డాలర్లు 663, పౌండ్లు 30, సింగపూర్ కరెన్సీ 12 డాలర్లు, ఆస్ట్రేలియా కరెన్సీ 15 డాలర్లు, ఆదాయంగా వచ్చినట్టు ఆలయ డిప్యూటీ కమిషనర్ బీహెచ్‌వీఎస్ఎస్ కిషోర్ కుమార్ తెలిపారు. ఈ లెక్కింపులో ధర్మకర్తల మండలి, ఛైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది భక్తబృందం పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుల సత్కారానికి దరఖాస్తులు

సత్యనారాయణపురం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వయోవృద్ధ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శతాధిక వృద్ధులకు సత్కారం నిర్వహించనున్నట్టు ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ చల్లా హరికుమార్ పేర్కొన్నారు. మంగళవారం దుర్గాపురం విజయ్ నర్సింగ్ కళాశాలలో శతాధిక వృద్ధుల సత్కారం కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు, ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన నూరేళ్లు పూర్తిచేసుకున్న వయోవృద్ధులను గుర్తించి వారినందరినీ ఒకే వేదికపై ఉంచి ప్రముఖుల చేతులమీదుగా సత్కరించనున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 12 సార్లు 17 మంది శతాధిక వృద్ధులను గుర్తించి సత్కారం చేశామన్నారు. నూరేళ్లు పూర్తిచేసుకున్న వారు వచ్చేనెల 10లోపు వయోవృద్ధ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో స్వయంగా కానీ, 9848111138, 9347572766 ఫోన్ నంబర్లలో కానీ నమోదు చేయించుకోవాలని కోరారు. శతాధిక వృద్ధుల సత్కారం ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ట్రస్టీలు తట్టి అర్జునరావు, అమరా ఉమామహేశ్వరరావు, కే మధుసూదనరావు, పీ లక్ష్మీ నరసింహరావు, వెంకటేష్ గోదావరి పాల్గొన్నారు.



శతాధిక వృద్ధుల సత్కారం కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ చల్లా హరికుమార్, ట్రస్టీలు

31న ఉమ్మడి జిల్లాల యోగాసన పోటీలు

విజయవాడ, స్పోర్ట్స్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కృష్ణాజిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ సందర్భంగా ఈ నెల 31న ఉమ్మడి జిల్లాల యోగాసన పోటీలు నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ కార్యదర్శి ఎల్ మురళీకృష్ణా తెలిపారు. ఈ పోటీలు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నందు జరుగుతాయని, జూనియర్, సబ్ జూనియర్ బాలబాలికలు, సీనియర్ పురుషులు, స్త్రీల విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచినవారు 30న ఉదయం 11 గంటల లోపు తమ పేర్లు ఫోన్ నెంబర్ 94411 19909, 94402 276648 నందు నమోదు చేసుకోవాలని కోరారు.

జర్నలిస్టుల అక్రిడిటేషన్ జీవోలో మార్పులు చేయాలి

విజయవాడ సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జారీ చేసిన జర్నలిస్ట్ అక్రిడిటేషన్ జీవోలో మార్పులు చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు విజయవాడ పీఎన్‌బీఎస్ సముదాయంలో ఉన్న రాష్ట్ర పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్ స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ పీ కిరణ్‌కుమార్‌కు మంగళవారం విడివిడిగా వినతిపత్రాలను అందజేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని, ఎంపానల్‌మెంట్ అర్జీలను వెంటనే పరిశీలించి అక్రిడిటేషన్ పొందే వీలు కల్పించాలని, దరఖాస్తులను ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, డిగ్రీ/ఇంటర్ విద్యార్హత ప్రమాణికం కంటే నియామకాన్ని, అనుభవాన్ని పరిగణలోకి తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ నేతలు ఖాజావలి, ఎం రాఘవులు, షేక్ సల్మాన్, సురేష్‌బాబు, తుపాకుల హరికృష్ణ, ఆవుటి బాబు పాల్గొన్నారు.



పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలతకు వినతిపత్రం ఇస్తున్న నేతలు

పూజకు వేళాయె..



క్రేన్‌తో తరలిస్తున్న భారీ విగ్రహం



» పందిళ్లకు తరలిన గణనాథులు » ఊరూ.. వాడా.. చవితి సందడి

» కిక్కిరిసిన వీధులు » ఆకాశాన్నంటిన పూల ధరలు



పూజకు సిద్ధం చేసిన గణనాథులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీ) : గణేష్ చతుర్థి వేడుకలకు సర్వం సిద్ధమైంది. విజయవాడ నగరంతో పాటు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు చవితి సందడితో మారుమోగుతున్నాయి. గణేశ నవరాత్రులను పురస్కరించుకుని ఇష్టదైవం గణపతికి పూజాది కార్యక్రమాలు నిర్వహించేందుకు భక్తులు సమాయత్తమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం నుంచే పత్రిళ్ల క్రయవిక్రయాలు జోరందుకున్నాయి. మరోవైపు గణపతి విగ్రహాలను పందిళ్లకు తరలించే పనిలో యువత నిమగ్నమైంది. నగర శివారులోని ఎనికేపాడు, మామిడిపాకలు, నున్న, పోరంకి ప్రాంతాల నుంచి కొనుగోలు చేసిన భారీ గణనాథుల విగ్రహాలను క్రేన్ల సాయంతో వాహనంలోకి ఎక్కించి పందిళ్లకు తరలిస్తున్నారు.

పుర వీధుల్లో కోలాహలం

చవితి పూజా కార్యక్రమాల్లో పూలు, పండ్లు, పత్రిళ్లు ప్రధానమైనవి. గణనాథునికి పత్రిళ్లు, పూలు, పళ్లు సమర్పించడం సాంప్రదాయం. ఈ నేపథ్యంలో భక్తులకు అవసరమైన పత్రిళ్లు, పూలు, పండ్లు విక్రయదారులు మంగళవారం మధ్యాహ్నం నాటికే అందుబాటులోకి తెచ్చారు. నగరంలోని ప్రతి వీధిలోనూ విక్రయాలు జోరందుకున్నాయి. పటమట ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఆటోనగర్ బస్ టెర్మినల్ వరకు, హైస్కూల్ రోడ్డులో, రామవరప్పాడురింగ్, చుట్టుగుంట, సీతారామపురం, బీఆర్టీఎస్ రోడ్డు, గాంధీనగర్, సత్యనారాయణపురం, కృష్ణలంక రైతు మార్కెట్, వన్‌టౌన్ మార్కెట్ ప్రాంతాల్లో విక్రయాలు ఊపందుకున్నాయి. రోడ్డు పొడవునా దుకాణాలు వెలిశాయి. ఆరోగ్యానికి మేలు చేకూర్చడంతో పాటు గణనాథునికి ఇష్టమైన వాకుడు, బృహతీపత్రం, మారేడు, గరికె, ఉమ్మెత్త, రేగు, ఉత్తరేణి, మర్రి, మామిడి, గన్నేరు, నిమ్మ, దాడిమీపత్రం, మరువం, మరువకపత్రం, వావిలి, సన్నజాజి, గండకీపత్రం, జమ్మి, రావి, మద్ది, తెల్లజిల్లేడు పత్రాలను విక్రయానికి ఉంచారు.



వీటన్నింటినీ కలిపి కట్ట రూ.50 నుంచి రూ.100 వరకు విక్రయిస్తున్నారు. వీటితో పాటు పూజా మండపం అలంకరణ కోసం అరటి, కొబ్బరి, తాటి ఆకులను అందుబాటులోకి తెచ్చారు. చవితి పూజకు ఉపయోగించే ప్రతి ఆకు మానవాళి ఆరోగ్యదాయనిగానే ఉంటుంది. పాలు, పసరు స్రవించే ఈ ఆకులు మృత్యుంజయ కారకాలని, ఊపిరితిత్తులను శుద్ధిచేసి శ్వాసను మెరుగు పర్చుతాయని జీవశాస్త్రం చెబుతోంది. గజముఖుడైన వినాయకుడు అంకుశం లాంటి తన తొండంతో మన మనస్సులో పేరుకుపోయిన కల్మషభావాలను తొలగించాలని మొక్కుతూ పత్రిళ్లను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. అదేవిధంగా స్వామి వారికి నైవేద్యంగా సమర్పించేందుకు మామిడి, అరటి, జామ, ఎలక్కాయ, బత్తాయి, యాపిల్, ఉమ్మెత్త, మారెడు, సీతాఫలం, దానిమ్మ, సపోటా, పనస, మొక్కజొన్న, జామ తదితర పండ్లను కొనుగోలు చేసేందుకు భక్తులు రావడంతో నగర వీధులన్నీ కోలాహలంగా తయారయ్యాయి. పండ్ల సెట్ మొత్తాన్ని రూ.100 నుంచి రూ.150 వరకు విక్రయిస్తున్నారు. ఇదే ప్రాంతాల్లో మట్టి గణపతి ప్రతిమలను విక్రయిస్తున్నారు.

కిక్కిరిసిన పూలమార్కెట్

విఘ్నేశ్వరుడి అలంకరణకు, పూజలో మల్లె, చామంతి, మందార, బంతి, తెల్లజిల్లేడు, శంఖుపుష్పం, తెల్ల, ఎర్ర, పసుపు గన్నేరు, బొండుమల్లి, తామర, కలువ పుష్పాల విక్రయాలతో విజయవాడలోని కాళేశ్వరరావు మార్కెట్ కిక్కిరిసింది. ప్రతిఒక్కరూ పూజాది కార్యక్రమాల్లో తప్పనిసరిగా వీటిని ఉపయోగించడం ఆచారం కావడంతో పూలకు డిమాండ్ అమాంతం పెరిగింది. కేజీ చామంతి రూ.1,200, బంతి రూ.700, మల్లె రూ.2వేలు హోల్‌సేల్‌గా విక్రయాలు జరుపుతున్నారు. మిగిలిన పుష్పాలు ధరలు కాస్త అందుబాటులోనే ఉన్నాయి.









విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డులో..





కాళేశ్వరరావు పూల మార్కెట్

గణేశ నిమజ్జనానికి ఏర్పాట్లు

» నగరపాలక కమిషనర్ ధ్యానచంద్ర

వన్‌టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : వినాయక చవితి సందర్భంగా కృష్ణానదిలో గణేశ నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. మంగళవారం పర్యటనలో భాగంగా సీతమ్మవారి పాదాలు, వన్‌టౌన్, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, ఎంజీ రోడ్డు తదితర ప్రాంతాలను ఏర్పాట్లను పరిశీలించారు. వినాయక నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. భారీ విగ్రహాలను సీతమ్మవారి పాదాల వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లను పూర్తి చేయాలని, చిన్న విగ్రహాల కోసం ప్రత్యేకంగా టాంకర్‌ను ఏర్పాటు చేసి ఇంటి వద్దనే టాంకర్‌లో నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకోవాలని, కాలువల వద్ద కేవలం వినాయకుని మాత్రమే నిమజ్జనం చేసి, ఆకులు పూలను వేసేందుకు ప్రత్యేక డస్ట్‌బిన్స్ ఏర్పాటుచేసి వాటిని తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు సహకరించి పెద్ద విగ్రహాలను కేవలం సీతమ్మవారి పాదాల వద్ద



కృష్ణానదిలో గణేశ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

ఏర్పాటుచేసిన పాయింట్లోనే నిమజ్జనం చేయించాలని కోరారు. ప్రజలందరూ పర్యావరణహిత వినాయకుడిని పూజకు వినియోగించి సహకరించాలని విన్నవించారు. పర్యటనలో చీఫ్ సిటీప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాసరెడ్డి, జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బాబు శ్రీనివాస్, జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



కంకిపాడు సమీపంలోని గోసాల తయారీ కేంద్రం నుంచి వినాయక విగ్రహాన్ని రామవరప్పాడులోని సాయినగర్ కాలనీలో తమ మండపానికి తరలిస్తున్న యువత



పోరంకి సెంటర్‌లో మార్కెట్ సందడి..

మానసిక వేదన కలిగించినందుకు
రూ. 30 వేలు చెల్లించండి

» టీవీఎస్ షోరూం డీలర్‌కు జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశం

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : నూతనంగా కొనుగోలు చేసిన ద్విచక్ర వాహనం రిపేరు చేయడంలో జాప్యం చేసినందుకుగాను రూ. 25 వేలు, ఖర్చులకు రూ. 5వేలు చెల్లించాలని మచిలీపట్నం కాసా మోటార్స్ టీవీఎస్ షోరూం డీలర్‌ను కృష్ణాజిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశించింది. వివరాల్లోకి వెళితే.. పెడన మండలానికి చెందిన కర్రా జాన్‌రాజు టీవీఎస్ షోరూంలో జూపిటర్ మోపెడ్‌ను 2024 ఏప్రిల్ 9న రూ.లక్షా 6 వేలకు కొనుగోలు చేశాడు. అయితే నెలరోజులకే వాహనం డిజిటల్ మీటర్ పనిచేయకపోవడంతో షోరూం సర్వీసు సెంటర్‌కు ఇచ్చాడు. 15 రోజుల్లో ఇస్తామని చెప్పినప్పటికీ 15 నెలలు గడిచినా రిపేరు చేసి ఇవ్వకపోవడంతో బాధితుడు మచిలీపట్నం వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. కమిషన్ అధ్యక్షుడు నందిపాటి పద్మారెడ్డి, మహిళా సభ్యురాలు శ్రీలక్ష్మి కేసు పూర్వాపరాలను పరిశీలించి వాహనానికి కొత్త డిజిటల్ మీటర్‌ను అమర్చి 15నెలల వారంటీ పెంచి ఫిర్యాదుదారుడికి అప్పగించాలని, అతడికి మానసిక వేదన కలిగించినందుకు రూ. 25 వేలు, ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు చెల్లించాలని తీర్పు ఇచ్చారు. ఈ తీర్పు 30 రోజుల్లో అమలు చేయాలని పేర్కొన్నారు.

ఎడ్లంక కోతపై డ్రోన్ విజువలైజేషన్

అవనిగడ్డ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని దివి గ్రామమైన ఎడ్లంక నది కోత పరిస్థితిపై రెవెన్యూ అధికారులు డ్రోన్ విజులవలైజేషన్ ప్రారంభించారు. ఎడ్లంక దీవిలో కోత గురించి టీడీపీ నేత బొబ్బా గోవర్దన్ హోంమంత్రి వంగలపూడి అనితకు ఇటీవల ఫొటోలతో సహా ఆధారాలు ఇచ్చి వెంటనే విపత్తుల నివారణ సంస్థ నుంచి సాయమందించాలని కోరారు. దీనికి తోడు గ్రామస్థులు కూడా గడిచిన నాలుగురోజుల కాలంగా తమకు శాశ్వత పునరావాసం కల్పించాలని కోరగా, హోంమంత్రి అనిత ఆదేశాలతో స్పందించిన రెవెన్యూ యంత్రాంగం కలెక్టర్ డీకే బాలాజీ సూచనలతో మంగళవారం ఎడ్లంక పరిస్థితిని డ్రోన్ ద్వారా విజువలైజేషన్ చేశారు. గ్రామంలో ఇప్పటికీ వందలాది ఎకరాల భూమి, పదుల సంఖ్యలో ఇళ్లు నదీ గర్భంలో కలసిపోగా, ఆ పరిస్థితిని అధికారులు డ్రోన్ ద్వారా చిత్రీకరించారు. కలెక్టర్ ద్వారా ఈ వీడియోలను ప్రభుత్వానికి సమర్పించి ప్రభుత్వ ఆదేశాలతో తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు తెలిపారు.

భక్తులకు సౌకర్యంగా దసరా ఏర్పాట్లు

» దుర్గగుడి ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా దసరా మహోత్సవాల ఏర్పాట్లను వేగవంతం చేయాలని దుర్గగుడి ఈవో వీకే శీనానాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పలు విభాగాల అధికారులతో కలిసి దేవస్థానంలో జరుగుతున్న దసరా ఏర్పాట్లను, అన్నదాన విభాగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఘాట్ రోడ్డులో వాహనాల పార్కింగ్‌ను పరిశీలించి భక్తులకు అసౌకర్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సామాన్య భక్తుల సెల్‌ఫోన్లు భద్రపరచుకోవటంతో పాటు వీఐపీలకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. ఘాట్‌రోడ్డులో తక్షణమే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. కుమ్మరిపాలెం సెంటర్ వైపు నుంచి వచ్చే భక్తులకు దుర్గాఘాట్ ఎదురుగా ఉన్న సబ్‌వేను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కనకదుర్గానగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఎలివేటెడ్ క్యూ



ఘాట్ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఈవో

ప్రాంతంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు వేదిక ఏర్పాటు చేయాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బీటీ రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం అన్నదాన విభాగాన్ని పరిశీలించి బయోమెట్రిక్ ద్వారా ఎంతమంది భక్తులు అన్నప్రసాదం స్వీకరిస్తున్నారని సంబంధిత విభాగ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు.

- పర్యావరణ పరిరక్షణలో భాగంగా కనకదుర్గానగర్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఈవో మట్టివిగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరారు.
- మహామండపం 4వ అంతస్తులో దసరా మహోత్సవాలను పురస్కరించుకుని ఈవో 9 అండ్ 9 సాఫ్ట్‌వేర్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాలలో టెక్నాలజీ వినియోగం, టిక్కెట్ల కౌంటర్ల ఏర్పాటు కోసం చేపట్టివలసిన ప్రణాళికలు తదితర అంశాలపై చర్చించారు.



కనకదుర్గానగర్‌లో బీటీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఈవో

బంగారం వ్యాపారి అదృశ్యం

విజయవాడ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : నగరానికి చెందిన బంగారం వ్యాపారి అదృశ్యమయ్యాడు. దీనిపై మాచవరం స్టేషన్‌లో కేసు నమోదైంది. పాలిక్లీనిక్ రోడ్డులోని రాధామాధవ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న ఫీ షావాల్ జైన్ వన్‌టౌన్‌లో సాయిరాజేంద్ర జ్యూవెలర్స్ పేరుతో వ్యాపారం చేస్తున్నాడు. ట్రేడింగ్ యాప్‌లో రూ. 4కోట్ల వరకు పెట్టుబడి పెట్టాడు. అందులో నష్టాలు రావడంతో రెండు రోజుల కిందట ఇంట్లోనుంచి వెళ్లిపోయాడు. ఆయన కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీ కెమెరాలను పరిశీలించారు. వ్యాపారి విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి హౌరా ఎక్స్‌ప్రెస్ ఎక్కినట్టు తేలింది. దీంతో ఆయన కుమారుడు కోల్‌కతాలో ఉన్న బంధువులకు ఫోన్‌చేసి విషయం చెప్పాడు. ఆయన బంధువులు కోల్‌కతా రైల్వే స్టేషన్‌లో సీసీ కెమెరాలో పరిశీలించగా అక్కడ రైలు దిగినట్టు ఫుటేజీలో తేలింది. బంధువుల ఇంటివద్ద ఉండటంతో ఆయన్ను తీసుకురావడానికి కుమారుడు కోల్‌కతా వెళ్లాడు.

వైషమ్యాలు పెంచేలా పేర్ని వ్యాఖ్యలు

» నానీపై ఏలూరులో కేసు నమోదు

ఏలూరు క్రైం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి పేర్ని నానిపై ఏలూరులో కేసు నమోదైంది. ఏలూరు జిల్లా పెదవేగి మండలం కొండలరావుపాలెంలో ఈనెల 21న జరిగిన సంఘటనలపై ఆ తర్వాత రోజు ఏలూరులో విలేకరుల సమావేశంలో పేర్ని నాని కించపర్చేలా వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నాయకులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తప్పుకుంటే ఎవరు మిగులుతారో చూసుకుందామంటూ నాని హింసను ప్రేరేపించే వ్యాఖ్యలు చేశారని, అబ్బయ్య చౌదరిని చంపితే వెయ్యిమంది అబ్బయ్య చౌదరిలు పుడతారంటూ రెండు వర్గాల మధ్య వైషమ్యాలు పెంచేలా మాట్లాడారని ఫిర్యాదులో టీడీపీ నేతలు పేర్కొన్నారు. పోలీసులను కూడా కించపరిచే వ్యాఖ్యలు చేశారని, ప్రజల్లో అపోహలు కలిగించే రీతిలో మాట్లాడారని టీడీపీ నాయకుడు నేతల రవి నేతృత్వంలో ఫిర్యాదు చేశారు. దీంతో పేర్నినానిపై సెక్షన్ 353(2), 351(3) బీఎన్‌ఎస్ చట్టం కింద ఏలూరు త్రిటౌన్ ఎస్ఐ అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెవెన్యూ ఉద్యోగులపై
క్రమశిక్షణ చర్యలు

(5వ పేజీ తరువాయి)

కాటూరి బసవరావు, మహ్మద్ అసుదుల్లాపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. క్రమ శిక్షణ చర్యలకు సంబంధించిన నోటీసులు అందుకున్న ఉద్యోగులు పది రోజులలోపు సంజాయిషీ ఇవ్వాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు. తహసీల్దార్ వెంకటశివయ్య ప్రస్తుతం గన్నవరం తహసీల్దార్‌గా పనిచేస్తున్నారు. వీఆర్వోలు కాండ్ర వీరాస్వామి, చౌటపల్లి శ్రీను తోట్లవల్లూరు మండలంలోనే పనిచేస్తున్నారు. వేమూరి సాయిమహేష్ ఇబ్రహీపట్నం మండలంలో, పులివర్తి రవికిషోర్ విజయవాడలో పనిచేస్తున్నారు. మిగిలినవారు ఇటీవల జరిగిన బదిలీల్లో ఇతర మండలాలకు వెళ్లారు. ప్రభుత్వం తొమ్మిది మంది రెవెన్యూ అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకునేందుకు నోటీసులు జారీ చేయడంతో ఈ అంశం రెవెన్యూ వర్గాలలో చర్చనీయాంశంగా మారింది. వీరిపై వేటు పడటం ఖాయమని రెవెన్యూ వర్గాలు చెప్పుకుంటున్నాయి.

అరుదైన గౌరవం

(5వ పేజీ తరువాయి)

పనిచేస్తున్నారు. జాతీయ ఉత్తమ అధ్యాపకురాలిగా ఎంపికైన అయ్యర్ విజయలక్ష్మిని కాలేజీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తున్న మెండా దేవానంద్ కుమార్ జాతీయ ఉత్తమ తెలుగు అధ్యాపక అవార్డుకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 5న భారత రాష్ట్రపతి చేతుల మీదగా న్యూఢిల్లీలో వీరిద్దరూ జాతీయ అవార్డులను అందుకోనున్నారు.

చాలా సంతోషంగా ఉంది : దేవానంద్

దేశవ్యాప్తంగా ఎంపికైన 21 మందిలో నేను ఒకడ్ని అయినందుకు చాలా సంతోషంగా ఉంది. అవార్డు నాలో మరింత స్ఫూర్తిని నింపింది. ఇలాంటి అవార్డులు ప్రభుత్వ కళాశాలల్లో పనిచేసే అధ్యాపకులకు రావడం ప్రభుత్వ కళాశాలల మీద విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరింత నమ్మకాన్ని కలిగిస్తాయి. రాష్ట్రం నుంచి ఒకే ఒక్క తెలుగు అధ్యాపకుడిగా ఈ అవార్డు దక్కడం తెలుగు వారికి గర్వకారణమని భావిస్తున్నా.

బనకచర్లతో రాయలసీమకు
ఎలాంటి ప్రయోజనం లేదు

» రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపేయండి

» విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు

గాంధీనగర్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుతో రాయలసీమకు ఐదు పైసల లాభం లేదని ఈ ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్ర ప్రజల మెడకు గుదిబండలా మారుతుందని విశ్రాంత ఐపీఎస్ అధికారి, ఆలోచనాపరుల వేదిక నేత ఏబీ వెంకటేశ్వరరావు విమర్శించారు. 'ప్రాజెక్టులు ప్రజల కోసం నిర్మించాలి' నినాదంతో ఆలోచనాపరుల వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి ఆరురోజులపాటు శ్రీశైలం జలాశయం ఆధారంగా నిర్మాణంలో ఉన్న, నిర్మించిన ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, రైతులు, స్వచ్ఛంద, ప్రజా సంఘాలు, నిపుణులతో చర్చించామన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. రాయలసీమకు నీటి లభ్యత కరువు లేదని, నీటి పారుదల కరువు మాత్రమే ఉందన్నారు. రూ.82 వేల కోట్ల చిత్తు లెక్కతో ప్రతిపాదిస్తున్న పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును విరమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూ. 3 వేల కోట్లు వృథా అయ్యే గత ప్రభుత్వం చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఇంతటితో నిలుపుదల చేయాలన్నారు. దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ స్టే కూడా విధించిందని గుర్తుచేశారు. ఇప్పటికే ఖర్చు చేసిన రూ.750 కోట్లను రుషికొండ పద్దులో కలిపేయండని ఎద్దేవా చేశారు. గత వైసీపీ ప్రభుత్వం నీటిపారుదల రంగాన్ని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయడం సమంజసమన్నారు. రాష్ట్రంలో శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటి ప్రాజెక్టుల విశ్లేషకుడు టి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సముద్రం పాలయ్యే నీటిని సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. రైతుసేవ సంస్థ అధ్యక్షుడు అక్కినేని ప్రసాద్ పాల్గొన్నారు.

'విజయ' డైరెక్టర్ల ఎన్నిక ఏకగ్రీవం

(5వ పేజీ తరువాయి)

అధికారి గురునాథం ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. తొలుత మూడు డైరెక్టర్ పదవులకు ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. పరిశీలనలో తిరువూరు మండలం చిట్టేలకు చెందిన బోయపాటి సుశీల నామినేషన్ తిరస్కరణకు గురవ్వగా, ముష్టికుంట్లకు చెందిన గద్దె రంగారావు తన నామినేషన్‌ను మంగళవారం ఉపసంహరించుకున్నారు. ఈ సందర్భంగా విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు నూతన డైరెక్టర్లు నగేశ్, రామారావు, వాణిశ్రీని సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్షా యాభై వేల మంది పాడి రైతులకు తమ పాలకవర్గం ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు వివరించారు. అందువల్లే ప్రతిసారీ ఎన్నికలు పోటీ లేకుండా ఏకగ్రీవం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, డైరెక్టర్లు వేమూరి సాయి వెంకట రమణ, చలసాని చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

ధరాఘాతం!

(5వ పేజీ తరువాయి)

చెందిన వ్యాపారులు గతంలో కొనుగోలు చేసేవారు. ఈ ఏడాది హైదరాబాద్ వ్యాపారులు అంతగా ఈ ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లాకు రాలేదు. దీంతో ముతక రకాల ధాన్యం మాదిరిగానే బీపీటీ రకం ధాన్యం 75కిలోల బస్తాను రూ.1,725 ధరకే కొనుగోలు చేశారు. కొందరు రైతులు బీపీటీ-5204 రకం ధాన్యం భవిష్యత్తులో ధర పెరుగుతుందనే కారణంతో గోడౌన్‌లలో భద్రపరిచారు. ప్రస్తుతం ఈ రకం ధాన్యం బస్తాకు బహిరంగ మార్కెట్‌లో రూ.1,800 మేర మాత్రమే ధర పలుకుతోంది. గతేడాది ఇదే రోజుల్లో బీపీటీ-5204 రకం బస్తా ధాన్యం రూ.2,100 నుంచి రూ.2,200 విక్రయించామని, ఈ ఏడాది ఇంత వరకు ధర పెరిగిన దాఖలాలు లేవని రైతులు వాపోతున్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	115, 124, 135
చికెన్ విత్ స్కిన్	220
చికెన్ స్కిన్‌లెస్	230

నెక్ కోడిగుడ్ల ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 550

టీడీపీ గుడివాడ రూరల్ మండల అధ్యక్షుడికి సన్మానం

గుడివాడ రూరల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): టీడీపీ గుడివాడ రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ మరలా టీడీపీ అధ్యక్షుడిగా కొనసాగటం పట్ల మంగళవారం పలువురు హర్షం వ్యక్తం చేశారు. బొమ్ములూరులోని మురళీ స్వగృహంలో ఆయన్ని కలిసి ఎంపీడీవో విష్ణు ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో జి.శ్రీనివాసరావు, కార్యదర్శులు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.


వాసే మురళీని సన్మానిస్తున్న ఎంపీడీవో, మండల పరిషత్ సిబ్బంది

స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ

తోట్లవల్లూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : బొడ్డపాడు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం స్మార్ట్ రైస్ కార్డులను సర్పంచ్ మూడే శివశంకర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, వీఆర్వో బి. నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కె. శివశంకర్, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటరత్నం చౌదరి, మాజీ సర్పంచ్ సీతారాం బాబు పాల్గొన్నారు.

విద్యార్థిని ప్రతిభ

గుడ్లవల్లేరు : వీవీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విద్యార్థిని, అధ్యాపకురాలు ఇరువురూ అంతర్జాతీయ సదస్సులో విజయం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు తెలిపారు. గుంటూరు విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో అల్బరిన్ అనే ఔషధ మోతాదుని కనుగొనే పద్ధతులపై తమ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.లావణ్య ఈ పోస్టర్‌ను ప్రదర్శించి ద్వితీయ బహుమతిని సాధించారన్నారు. అలానే తమ 4వ సంవత్సర విద్యార్థిని ఎన్. త్రివేణి ఈ పోస్టర్ ప్రదర్శించి ద్వితీయ బహుమతిని సాధించిందని ఆయన తెలిపారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది వారిని అభినందించారని ఆయన తెలిపారు.

రైతులకు తప్పని యూరియా కష్టాలు

● బ్లాక్ మార్కెట్‌లో యథేచ్ఛగా విక్రయాలు
● ఆందోళనలో రైతులు
● పట్టించుకోని అధికారులు

(ఆంధ్రజ్యోతి - కూచిపూడి): కూచిపూడిలోని నాలుగు ఎరువుల దుకాణాలకు కలిపి మంగళవారం 32 టన్నుల యూరియా దిగుమతి కావటంతో రైతుల ఆందోళనల మధ్య రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ అధికారుల సమక్షంలో యూరియా అమ్మకాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాలకు చెందిన రైతులు యూరియా కోసం బారులు తీరారు. అధికారులు ఎకరాకు అరకట్ట చొప్పున విక్రయాలు చేపట్టారు. కూచిపూడి ఎస్సై కె.ఎన్.విశ్వనాథ్ తన సిబ్బందితో దుకాణాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. చాలీచాలని యూరియా అందించటం వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు తూతూమంత్రంగా విక్రయాలు జరపటంతో వచ్చిన రైతులకు యూరియా అందక వెనుతిరిగారు. రూ.266లు ఉన్న కట్ట యూరియా బ్లాక్ మార్కెట్‌లో ఎరువుల దుకాణదారులు రూ.500లకు విక్రయిస్తున్నా రూ.600ల ధర ఉన్న లీటర్ నానో యూరియా, డీఏపీ కొంటేనే యూరియా అమ్ముతామంటూ దుకాణదారులు మెలిక పెడుతున్నా వ్యవసాయ శాఖాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


కూచిపూడిలో పోలీసుల సమక్షంలో యూరియా అమ్మకాలు

నానో యూరియా కొంటేనే యూరియా ఇచ్చారు



రూ.600ల నానోయూరియా కొంటేనే రూ.266ల యూరియా కట్ట అమ్మారు. నానో యూరియా కొనుగోలు రూ.600లు, కూలీల ఖర్చు కలసి రూ.1000లు అవుతుంది. అవసరం లేకున్నా నానో యూరియా బలవంతంగా దుకాణదారులు అంటగడుతున్నారు.

గరికె సుబ్బారావు, రైతు

మూడు ఎకరాలకు ఒక కట్ట యూరియా ఇచ్చారు



యూరియా కోసం దుకాణాల వద్దే రోజుల తరబడి పడిగాపులు పడాల్సి వస్తుంది. మూడు ఎకరాలకు ఒక కట్ట యూరియా అందించారు. నిడుమోలు దుకాణంలో 10 కట్టల యూరియాకి 7 వేలు వెచ్చించి పది గుళికల ప్యాకెట్లు కొనుగోలు చేయాల్సి వచ్చింది.

తుంగల వసంతరావు, రైతు

ఫిర్యాదు అందితే చర్యలు చేపడతాం

నానో యూరియా, నానో డీఏపీ కొంటేనే యూరియా అమ్ముతామని దుకాణదారులు మెలిక పెట్టినట్టు రైతులు ఫిర్యాదు చేస్తే చర్యలు చేపడతాం. అధిక ధరలకు ఎరువులు విక్రయించ రాదు.

శ్యామల, ఏడీఏ


మురుగునీటి నిల్వను పరిశీలిస్తున్న కమిషనర్ మనోహర్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

● మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్

గుడివాడ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి) : వార్డు పర్యటనలో తాను గుర్తించిన సమస్యలను పరిష్కరించినట్టు మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ తెలిపారు. మంగళవారం స్థానిక 7, 11వ వార్డుల్లో పర్యటించారు. గతంలో గుర్తించిన 11వ వార్డులోని మంచినీటి సరఫరా, 7వ వార్డు, కొత్తపేటలోని సీసీ రహదారి నిర్మాణాలను పరిష్కరించామన్నారు.వినాయకచవితి సందర్భంగా పెద్దకాలువ వంతెన వద్ద, దొండపాడు కాలువ దగ్గర పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు.

పశుసంవర్ధక శాఖ జేడీ నరసింహన్‌కు సత్కారం

గుడివాడ రూరల్ : గుడివాడ మండల ఎంపీడీవో బి.వై. విష్ణు ప్రసాద్‌కు ఉత్తమ ఎంపీడీవోగా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా మండల ప్రత్యేకాధికారి, పశుసంవర్ధక శాఖ జేడీ నరసింహన్ మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.

దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

● ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడివాడ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి) : దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్క కమిటీ సభ్యులు కృషిచేయాలని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు అన్నారు. సోమవారం రాత్రి స్థానిక బేతవోలులోని గంగా పార్వతీ సమేత ఆనందేశ్వర స్వామి దేవస్థాన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకచవితి, దసరా శరన్నరాత్రి మహోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం ధర్మకర్తల కమిటీ చైర్మన్ బుడమా రాజు, సభ్యులుగా కంచనపల్లి నాగేశ్వరరావు, కృష్ణవేణి, ముక్కపాటి సూర్యం, బెజవాడ ధనలక్ష్మి, వంగపండు అప్పారావు, గూడపాటి సుధారాణి, శ్రీనివాసరావు, వరలక్ష్మిలతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే వెనిగండ్లలు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, నాయకులు జగన్మోహనరావు, సాంబయ్య, పోలాసి ఉమా, శొంఠి శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, మజ్జి శ్రీనివాసరావు, సీతారాం, బోయినచంటి వడ్డే గిరి, రాజేష్, త్రినాథ్, తిరుపతిరావు, మురళీ పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడివాడ : నియోజకవర్గ ప్రజలు, కూటమి శ్రేణులు గణపతి నవరాత్రి మహోత్సవాలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం స్థానిక ప్రజావేదికలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, ప్రజానీకం మంచి కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టే పనుల్లో ఎటువంటి విఘ్నాలు లేకుండా వినాయకుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

పమిడిముక్కల, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం అమలుచేస్తున్న రైతు సంక్షేమ పథకాలు సద్వినియోగం అయ్యేలా వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కృషిచేయాలని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. గురజాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్యకమిటీ ప్రమాస్వీకారోత్సవంలో సోమవారం ఆయన పాల్గొని చైర్మన్‌గా కొండేటి సత్యనారాయణ, డైరెక్టర్లుగా కూచిపూడి సావిత్రి, శివరామకృష్ణ వరప్రసాద్ చేత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

పమిడిముక్కల : మహిళలకు పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుచేస్తూ కూటమి మహిళాభ్యుదయం కోసం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. తెలుగుమహిళా అధికార ప్రతినిధి షైనేని ఇందిర ఆధ్వర్యంలో వీరంకిలాకు శ్రీనివాస కల్యాణ మండపంలో మంగళవారం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన స్త్రీశక్తి విజయోత్సవ కార్యక్రమంలో కుమార్‌రాజా ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలనుద్దేశించి మాట్లాడారు. తల్లికి వందనం పథకం ద్వారా పిల్లల చదువుకోసం వారి బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం డబ్బు జమచేస్తుందన్నారు. మహిళాభ్యుదయానికి కృషిచేస్తున్న జమీగొల్వేపల్లికి చెందిన మహిళామండలి నాయకురాలు గుమ్మడి ఉషాదేవిని ఘనంగా సత్కరించారు. గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి, టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పామర్రు : నిరుద్యోగ యువతకు ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోవచ్చిన ఏడాదిలోనే 16,347 ఉపాధ్యాయుల పోస్టులతో మెగా డీఎస్సీ ని పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జినరేష్, టీడీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.


గురజాడ పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా


కేక్ కట్‌చేస్తున్న లింగమనేని బాబూరావు

ఘనంగా లింగమనేని జన్మదినం

పమిడిముక్కల, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : పమిడిముక్కల మండల మాజీ వైస్ ఎంపీపీ, టీడీపీ నాయకుడు లింగమనేని బాబూరావు జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. హనుమంతపురం, వీరంకిలాకులో పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య బాబూరావు కేక్ కట్‌చేసి స్వీట్లుపంచారు. మాజీ ఎంపీపీ ఎంవి. సుబ్బయ్య, లింగమనేని చంద్రశేఖర్, వీరేంద్ర, సుంకర ప్రవీణ్, పీఏసీఎస్ చైర్మన్ రామాంజనేయులు, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు

● వ్యవసాయాధికారి వి.శివనాగరాణి

పామర్రు, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా లాభదాయకమైన దిగుబడులు సాధించేందుకు అవకాశాలుంటాయని పామర్రు మండల వ్యవసాయాధికారి వి.శివనాగరాణి అన్నారు. పసుమర్రులో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులనుద్దేశించి మాట్లాడుతూ రసాయనిక ఎరువులను తగ్గించి, సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. కార్యక్రమంలో వీఏఏలు రాజు, విజయ్, రైతులు పాల్గొన్నారు.

గుడివాడ రూరల్: ప్రతి రైతూ కలుపు నివారణ చర్యలు చేపట్టాలని ఏడీఏ ఎస్.కవిత అన్నారు. మంగళవారం వలివర్తిపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరై ఏడీఏ మాట్లాడుతూ రైతులు వరి పొలంలో కలుపు నివారణ చర్యలు చేపడితే ఎక్కువ దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. గ్రామాల్లోని రైతులు ఎలుకల నివారణ చర్యలు ముందుగా చేపట్టాలన్నారు. రైతులు అవసరం మేరకు ఎరువులు తీసుకోవాలన్నారు. ఏవో బోలెం అనంతలక్ష్మి, వలివర్తిపాడు సహకార సంఘం అధ్యక్షుడు పంచకర్ల తాతయ్య, పాల్గొన్నారు.


వలివర్తిపాడులో రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ ఎస్.కవిత

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

పామర్రు, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): రైతులకు అందుబాటులో లేకుండా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని పామర్రు వ్యవసాయ అధికారి వి.శివనాగరాణి డీలర్లను హెచ్చరించారు. స్థానికంగా గల పలు ఎరువుల దుకాణాల్లో మంగళవారం ఎస్సై రాజేంద్రప్రసాద్‌తో కలసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు దుకాణాల్లో తప్పనిసరిగా స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయడంతోపాటుగా ప్రారంభ నిల్వలను ఎప్పటికప్పుడు బోర్డులపై వివరించాలని ఆదేశించారు. రైతులకు అవసరంలేకుండా లింకు ఎరువులను అంటగట్టవద్దని సూచించారు.

పెదపారుపూడి: వానపాముల, పెదపారుపూడి పీఏసీఎస్‌లను తహసీల్దార్ శ్రీను నాయక్ పరిశీలించారు. మంగళవారం పెదపారుపూడి సొసైటీలో 10-26-26 కాంప్లెక్స్ 144 కట్టలు, వానపాముల పీఏసీఎస్‌లో 20-20-0-13 కాంప్లెక్స్ 106 కట్టలు, 15-15-15 కాంప్లెక్స్ 168 కట్టలు, 10-26-26 కాంప్లెక్స్ 240 కట్టలు యూరియా ఉన్నట్టు గుర్తించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు రికార్డులు అప్‌డేట్‌గా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆంజనేయులు, పీఏసీఎస్ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏవో శివనాగరాణి

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

గుడివాడ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి) : లవ్ అండ్ కంపాక్షన్ మినిస్ట్రీస్ వేశపోగు జాకబ్ మెమోరియల్ చర్చ్ వ్యవస్థాపకుడు పాస్టర్ వేశపోగు విజయబాబు ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక గుడ్‌మెన్‌పేటలోని మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిషప్ జడ జానన్న, కొదమల ఎలైజా, టీడీపీ నాయకులు ఇమ్మానియేలు, సుధారాణి పాల్గొన్నారు.

బాలికలకు స్వీయరక్షణ తప్పనిసరి

● టూటౌన్ సీఐ హనీష్

గుడివాడ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి) : ప్రతి విద్యార్థీ ఆత్మరక్షణలో భాగంగా స్వీయరక్షణను నేర్చుకోవాలని టూటౌన్ సీఐ జె.ఆర్.కె హనీష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎస్పీ గంగాధరరావు ఆదేశాల మేరకు గుడివాడ డీఎస్పీ ధీరజ్ వినీల్ ఆధ్వర్యంలో స్వీయరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు స్వీయరక్షణ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ, ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కొనే విధానాలను నేర్చుకోవాలన్నారు. ప్రత్యేకంగా బాలికలకు స్వీయరక్షణ ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



బాలికలకు స్వీయరక్షణపై శిక్షణనిస్తున్న నిపుణులు

ప్రజలకు సురక్షిత తాగునీటిని అందించాలి

గుడ్లవల్లేరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలంలో ప్రజలకు సురక్షిత తాగునీటి సరఫరాకు తగు జాగ్రత్తలు పాటిస్తూ గ్రామాల్లో తాగునీటిని సరఫరాపై శ్రద్ధ వహించాలని గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహ్మద్ ఇమ్రాన్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో అంజనాదేవిల సమక్షంలో సమీక్ష నిర్వహించారు. తాగునీటిని సరఫరా చేసే పైప్‌లైన్ల లీకేజీలు మరమ్మతులు చేసి సురక్షిత తాగునీటిని ప్రజలకు అందించాలన్నారు.


పంచాయతీ కార్యదర్శులతో సమీక్షిస్తున్న ఎంపీడీవో ఇమ్రాన్

పేదలకు దుస్తుల పంపిణీ

గుడ్లవల్లేరు : లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరువారి ఆధ్వర్యంలో మంగళవారం నిరుపేదలకు అన్నదానం, దుప్పట్ల పంపిణీ నిర్వహించారు.

మట్టి వినాయకుడినే పూజిద్దాం


వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న కుసుమ కుమారి

తోట్లవల్లూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : రసాయన రంగులు లేని మట్టి వినాయక విగ్రహాలను ప్రజలు పూజించాలని, దీని వల్ల పర్యావరణానికి హాని ఉండదని తహసీల్దార్ ఎం.కుసుమకుమారి పేర్కొన్నారు. తోట్లవల్లూరు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పిట్టు వెంకటేశ్వరరావు తయారు చేయించిన 1300 మట్టి వినాయక ప్రతిమలను మంగళవారం తోట్లవల్లూరు లయన్స్ క్లబ్ వద్ద ప్రజలకు తహసీల్దార్ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు చాగంటి సాంబిరెడ్డి, చక్కా ఉదయభాస్కర్, లంకా వెంకటేశ్వరరావు, నెక్కలపూడి మురళీ పాల్గొన్నారు.

కూచిపూడి: కూచిపూడిలోని విగ్రహాల తయారీ దుకాణాల నుంచి వివిధ ఆకృతుల్లో ఉన్న గణనాథుని విగ్రహాలను వినియోగదారులు ట్రాక్టర్లలో తరలిస్తున్నారు.

గుడివాడ : స్థానిక విద్యావికాస్ పాఠశాలలో చిన్నారుల ఆధ్వర్యంలో మంగళవారం గణపతి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు మీగడ దివ్యశ్రీ, కోడూరు దాక్షాయిణిలు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు పాల్గొన్నారు. పెద ఎరుకపాడులోని లక్ష్మీచరణ్ పబ్లిక్ స్కూల్‌లో గణపతి పూజను ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ గంథం నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ గంథం వెంకటలక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ యమ్.డి అనీషాబేగం, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

గుడివాడ : స్థానిక శోభనా కాంప్లెక్స్ ఎదురుగా టీడీపీ నాయకులు దేవరపల్లి కోటి ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిమలు, మొక్కలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు లింగం చిట్టిబాబు, పెన్నేరు రమేష్, కొడాలి రాజా తదితరులు పాల్గొన్నారు. స్థానిక నెహ్రూ చౌక్ సెంటర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ అందజేశారు. క్లబ్ సభ్యులు వేణుగోపాల్, నిమ్మగడ్డ శివశంకర్, కిషోర్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు : మట్టి వినాయకుని ప్రతిమను పూజించండి పర్యావరణాన్ని కాపాడండని గుడ్లవల్లేరు పీఏసీఎస్ చైర్మన్ యెనిగళ్ల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం గుడ్లవల్లేరులో విజేతా సూపర్‌మార్కెట్ వారి సౌజన్యంతో గ్రామస్థులకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.

గుడ్లవల్లేరు : వినాయక చవితి పండుగ నిర్వహించేందుకు మండలంలో అన్ని గ్రామాల్లో ఉత్సవ శోభ బుధవారం సాయంత్రం నుంచే మొదలైంది. గుడ్లవల్లేరు మార్కెట్ సెంటర్లో విఘ్నేశ్వరాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. గంగా పార్వతీ సమేత సిద్ధేశ్వరాలయంలోని విఘ్నేశ్వరాలయం, రజక సంఘం ఆధ్వర్యంలోని నవరాత్రి పందిరిలో ఏర్పాట్లు ముమ్మరంగా నిర్వహించారు. కౌతవరంలో వినాయకుని ఆలయంలోనూ వినాయకచవితికి ఏర్పాట్లను నిర్వహించారు.


గుడ్లవల్లేరులో విజేతా సూపర్‌మార్కెట్ వారు ఉచితంగా పంపిణీ చేస్తున్న మట్టి విగ్రహాలు

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	115, 124, 135
చికెన్ విత్ స్కిన్	220
చికెన్ స్కిన్‌లెస్	230

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 550

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గోగినేనిపాలెం విద్యార్థులు



ఘంటసాల, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయిలో జరిగే సాఫ్ట్ బాల్ పోటీలకు గోగినేనిపాలెం పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం కృష్ణకుమారి తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన సాఫ్ట్ బాల్ సెలక్షన్స్‌లో బాలుర విభాగంలో ఆరుగురు, బాలికల విభాగంలో నలుగురు మొత్తం 10 మంది ఎంపికయ్యారని హెచ్‌ఎం తెలిపారు. శిక్షణ ఇచ్చిన పీడీ రామారావును, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.



కాలేఖాన్‌పేటలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న మంత్రి రవీంద్ర



మోపిదేవిలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న డీఎస్పీ విద్యశ్రీ, ముస్లిం పెద్దలు



ఘంటసాలలో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేస్తున్న ఎస్సై ప్రతాప్‌రెడ్డి

పర్యావరణహిత మట్టి గణపతిని పూజిద్దాం

• మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాలను పూజించి దైవానుగ్రహం పొందాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కాలేఖాన్‌పేట, ఈడేపల్లి తదితర ప్రాంతాల్లో వాసుదేవ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొని మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రకృతితో వినాయక చవితి పండుగ ముడి పడి ఉందన్నారు. రాష్ట్రంలో జరిగే అభివృద్ధి పనులకు ఏ విధమైన ఆటంకాలు లేకుండా సాగిపోవాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. కూటమి నాయకులు మోటమర్రి బాబా ప్రసాద్, లోగిశెట్టి వెంకటస్వామి, బచ్చుల బోసు బాబు, పిప్పళ్ళ కాంతారావు, సనకా నాగులు, డా. హసీంబేగ్ లక్ష్మీప్రసూన, జొన్నలగడ్డ మాధవి, వీఆర్‌కే మూర్తి, కాళీపట్నపు రఘు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, వడ్లమన్నాటి మారుతి దివాకర్, ఆర్.వి.ఎస్ మురళీధర్, ఎస్ కోటేశ్వరరావు, గంజాల రవికుమార్, కొనకళ్ల భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను తయారు చేసి పంపిణీ చేశారు. పద్మావతి మహిళా హిందూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సింగరాజు భారతి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. **గూడూరు** : రామరాజుపాలెం మండల పరిషత్ పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయుడు పోతార్లంక వెంకటేశ్వరరావు వినాయక మట్టి బొమ్మలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎంఈవో పి. సుబ్రహ్మణ్యం, విద్యా కమిటీ చైర్‌పర్సన్ దేసు రామశైలజ పాల్గొన్నారు. **ఘంటసాల** : ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు ఆదేశాల మేరకు ఘంటసాల ఎస్సై ప్రతాప్‌రెడ్డి మట్టి గణనాథులను మంగళవారం పంపిణీ చేశారు. సత్రం సెంటర్‌లో 100 మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా అందజేశారు. ప్రతి ఒక్కరూ మట్టి గణనాథులను పూజించి పర్యావరణ పరిరక్షణకు తమవంతు కృషి చేయాలన్నారు. **మోపిదేవి** : పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలని పూజించాలని డీఎస్పీ టి.విద్యశ్రీ సూచించారు. మోపిదేవిలో మట్టి విగ్రహాలను ఆమె పంపిణీ చేశారు. చల్లపల్లి సీఐ ఈశ్వరరావు, మోపిదేవి ఎస్సై వై.వి.సత్యనారాయణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. **అవనిగడ్డ రూరల్** : పులిగడ్డ గౌడపాలెంతోపాటు వివిధ ప్రాంతాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. పులిగడ్డ స్టార్ యూత్ గోల్డ్ ఆధ్వర్యంలో చలువ పందిళ్లు వేసి ముస్తాబు చేశారు.



బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో..

పాల్గొన్నారు. జిల్లా ప్రజలందరికీ మంత్రి కొల్లు రవీంద్ర వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో 45వ డివిజన్‌లో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు, వినాయక వ్రత కల్పం పుస్తకాలు పంపిణీ చేశారు. టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, 45వ డివిజన్ పార్టీ ఇన్‌చార్జ్ పివి ఫణికుమార్, బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు వివిఎస్ఎస్ఆర్ శర్మ, మోపర్తి సుబ్రహ్మణ్యం, అంబటిపూడి నాగలక్ష్మి, చేడవరపు



కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్లో వినాయక చవితి వేడుక

ముస్లిం నేతల ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

చల్లపల్లి : చల్లపల్లి ముస్లిం పెద్దలు మట్టి వినాయకుని బొమ్మలు పంపిణీ చేసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారని అవనిగడ్డ డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ కొనియాడారు. చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, ఎస్సై పిఎస్‌వి.సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో మంగళవారం ఏటీఎం సెంటరులో ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ నసీం ఫౌరి, అబ్దుల్ అహ్మద్ జానీ, గఫార్, అర్షద్, రహీం, మహమ్మద్ కరీముల్లా, షేక్ సిలార్, ఆటోనగర్ అసోసియేషన్ నేతలు అన్వర్ బాషు, గయాస్, రఫీ, సమీర్, మహమ్మద్ యూనస్ తదితరులు 400 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. డీఎస్పీ విద్యశ్రీకి యూనస్ ఆకర్షణీయమైన మట్టి గణపతి విగ్రహాన్ని బహూకరించారు. చల్లపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి గణపతి బొమ్మల పంపిణీ జరిగింది. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ముమ్మనేని నాని, వరదా హరిగోపాల్, నర్రా సాయిబాబు, మోపిదేవి వెంకటేశ్వరరావు, ఉప్పల సాంబశివరావు, కస్తూరి ప్రసాద్, టి.సాంబశివరావు, ఎంవి. కృష్ణారావు, రాయపాటి రాధాకృష్ణ, ఉప్పల నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

కొమ్మారెడ్డిలో చవితి వేడుకలు

బంటుమిల్లి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మట్టి వినాయకుణ్ణి తయారు చేసి పూజించారు. శివ పార్వతులు, వినాయక, కుమారస్వామి వేషాలు ధరించి చిన్నారులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మారెడ్డి కిషోర్, శ్రీమతి ఎస్‌జివి శోభ, విద్యార్థులు పాల్గొన్నారు. **ఘంటసాల** : చిలకలపూడి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మట్టి గణపతికి విశేష పూజలు జరిపారు. ఎంఈవో శివశంకర్ రావు, హెచ్‌ఎం జ్యోతి, ఉపాధ్యాయులు భగవాన్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



అవగాహన సదస్సులో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి కె.వి.రామకృష్ణయ్య

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాల వల్ల ఎన్నో అనర్థాలు వస్తాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వి.రామకృష్ణయ్య అన్నారు. గిలకలదిండి మునిసిపల్ హైస్కూల్‌లో మంగళవారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో రామకృష్ణయ్య మాట్లాడారు. చిన్న వయసులో వివాహం చేసుకోవడం వల్ల ఇబ్బందులకు గురి కావలసి వస్తుందన్నారు. యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలన్నారు. డీవైఈవో సింగ్, చైల్డ్ వెల్ఫేర్ ఈగల్ టీమ్ ప్రతినిధులు పాల్గొన్నారు. **చల్లపల్లి** : బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎంఈవో పి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మొవ్వ మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నిమ్మలతోటలోని శ్రీఅయ్యప్పస్వామి క్షేత్ర ఆవరణలో బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన సదస్సు జరిగింది. చట్టరీత్యా బాల్య వివాహాలు నేరమన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విశ్రాంతమ్మ, న్యాయవాదులు తుటారం ప్రసాద్, పరిశె సరస్వతి, ఏఎన్ఎం సుందరి మాట్లాడారు. రాణి పర్యవేక్షణలో జరిగిన సదస్సులో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఫ్రెషర్స్ డే వేడుకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

విద్యార్థులు మంచి నడవడికతో ఎదగాలి

చల్లపల్లి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : మంచి నడవడికతో యువత ఎదగాలని శాసనసభ ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో మంగళవారం శ్రీవివేకానంద డిగ్రీ, విజయ జూనియర్ కళాశాలల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, వివేకానందుని సాహిత్యం చదివితే జీవితం ప్రకాశవంతంగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణుడు విడియాల చక్రవర్తి, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, సీఐ కె.ఈశ్వరరావు, ఎస్సై పి.ఎస్‌వి.సుబ్రహ్మణ్యం, విద్యారంగ ప్రముఖులు నాగళ్ల భీమారావు, ప్రిన్సిపాల్స్ పెమ్మసాని రమేష్‌బాబు, షేక్ అబ్దుల్ రహీం తదితరులు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు విడియాల చక్రవర్తి పలు అంశాలపై ప్రసంగించారు. అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.

సహాయ ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం



సహాయ ఫౌండేషన్ కార్యక్రమంలో కేకు కట్ చేస్తున్న బండి రామకృష్ణ

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : సహాయ ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకమని డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ అన్నారు. మదర్ థెరెసా స్ఫూర్తితో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు, గర్భిణీలు, వృద్ధులకు రూ.15కే భోజనం కార్యక్రమాన్ని సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం పల్లపోతు సర్వేశ్వరరావు అన్నదాన సత్రంలో కార్యక్రమం నిర్వహించారు. బండి రామకృష్ణ మాట్లాడుతూ, రెండు సంవత్సరాలుగా వేలాది మంది పేదలకు రూ. 15కే భోజనం పెట్టి ఆకలి తీర్చడం ఆదర్శప్రాయమన్నారు. మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, మార్కెట్ యార్డు చైర్మన్ కుంచే నాని, సంస్థ చైర్మన్ ఉస్మాన్‌బాషా, ఫౌండేషన్ కార్యవర్గ సభ్యుడు పల్లపోతు సీతారామకృష్ణ, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ పాల్గొన్నారు.

లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సేవలు అభినందనీయం



మచిలీపట్నం టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సేవలు అభినందనీయమని మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. లేడీయాంప్థిల్ జూనియర్ కళాశాలలో 110 మంది విద్యార్థులకు రూ.50 వేలు ఖరీదు చేసే యూనిఫాం సంస్థ కన్వీనర్ లంకిశెట్టి బాలాజీ అందజేశారు. విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఉచితంగా యూనిఫాం అందించడం అభినందనీయమన్నారు. లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలన్నారు. రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ దోరడ్ల హేమకుమార్, ప్రిన్సిపాల్ పి.లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరిబాబు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి, చలువాది కోటేశ్వరరావు, అధ్యాపకులు విజయశ్రీ, సుందరలక్ష్మి, మమత, షాహిదా సుల్తానా, జ్యోతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైస్‌మెన్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదాన పక్షోత్సవాలు

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : వైస్‌మెన్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు మంగళవారం జరిపారు. సర్కారుతోటలోని వాసవీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు సయ్యద్ పీర్ కంటి పరీక్షలు నిర్వహించారు. వైస్‌మెన్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ ఉడత్తు శ్రీనివాసరావు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లజోళ్లు, మందులు పంపిణీ చేశారు. నేత్రదానంపై అవగాహన కల్పించారు. వైస్‌మెన్ క్లబ్ సభ్యులు, వృద్ధాశ్రమం ప్రతినిధులు రాము, ఆలీ బాషా, గణేష్, విజయలక్ష్మి, షేరాలి, గజ్జల వీరరాఘవయ్య, సాంబశివరావు, సరస్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేఈబీ కెనాల్‌లో వ్యక్తి గల్లంతు

మోపిదేవి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : కె.కొత్తపాలెం గ్రామానికి చెందిన మత్తి రమేష్ (55) కేఈబీ కెనాల్‌లో సోమవారం గల్లంతయ్యాడు. తాపీ పని చేసుకుని జీవిస్తున్న రమేష్ సేదతీరేందుకు కేఈబీ కెనాల్ వద్ద వెళ్లి ప్రమాదవశాత్తూ కాల్వలో పడి గల్లంతయ్యాడు. కుమారుడు మత్తి మణికంఠ ఫిర్యాదు మేరకు మోపిదేవి ఎస్సై సత్యనారాయణ, పోలీసు సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.

కొడుకు హత్య కేసులో తండ్రి అరెస్టు

గూడూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : కొడుకు వీరంకి విఘ్నేశ్వరరావును హత్య చేసిన తండ్రి వీరంకి నిరంజనరావును మంగళవారం సీఐ నాగేంద్రప్రసాద్ అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు గూడూరు ఎస్సై కె.ఎన్.వి. సత్యనారాయణ తెలిపారు.

గూడూరు మండలం కంకటావలో విఘ్నేశ్వరరావు తాగి తరచూ గొడవపడటంతో తండ్రి నిరంజనరావు ఈనెల 9వ తేదీన కొట్టి హత్య చేశాడు. విఘ్నేశ్వరరావు మృతదేహాన్ని యూరియా సంచిలో వేసి సమీప పొలాల్లో పడేశాడు. ఈనెల 22న విఘ్నేశ్వరరావు సోదరుడు సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని గుర్తించారు. తండ్రి నిరంజనరావును స్పెషల్ మొబైల్ కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

రైతు నేస్తం చెక్కుల పంపిణీ

కోడూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కోడూరు, లింగారెడ్డిపాలెం, వి.కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలోని రైతులకు రైతు నేస్తం చెక్కులను మంగళవారం ఆయా పీఏసీఎస్ చైర్మన్లు మంగళవారం అందజేశారు. బ్యాంక్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు, కోడూరు, వి.కొత్తపాలెం, లింగారెడ్డిపాలెం పీఏసీఎస్‌ల అధ్యక్షులు పూతబోయిన కరుణ కుమార్, రేపల్లె పిచ్చేశ్వరరావు, కోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

బంటుమిల్లి : బంటుమిల్లిలో ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తహసీల్దార్ కాగిత పూర్ణచంద్రరావు, ఏడీఏ రమాదేవి తనిఖీ చేశారు. పొటాష్ నిల్వలకు ఆధారాలు చూపించాలని ఆదేశించారు. **గూడూరు** : తరకటూరులోని ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ఏవో రామకృష్ణ, విజిలెన్స్ డీఎస్పీ బంగారురాజు, గూడూరు ఎస్సై సత్యనారాయణ, విజిలెన్స్ ఎస్సై కృష్ణసాయి, సిబ్బంది పాల్గొన్నారు.

పెడన కౌన్సిల్ సమావేశం 30న

పెడన, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : పెడన మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు జరుగుతుందని కమిషనర్ ఎల్. చంద్రశేఖరరెడ్డి తెలిపారు.